4167

ప్రబుద్ధాంధ్ర

సచిత్రమాసపత్రిక



విడిసంచిక రెండు అణాలు ౬ ౧౦ సంపాదకుడు

సంవత్సర చందా రూపాయి అక్టోబరు ౧౯౩౫ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

రాజమండ్రి

విరాళములు

సంవత్సరచందాలవల్ల మాత్రమే ప్రబుద్ధాంధ్రను నిర్వహించడం చాలా కష్టంగా వుంది. ఈసంగతి గమనించి, ఆంధ్రజాతీయవికాసం కోసం ఉత్కంఠులై వున్న ఔదార్యవంతులు ఉత్సాహపరిమితాలైన విరాళాలు దయచేస్తూ మాకు చాలా ఆసరా అవుతున్నారు. అలాంటివా రింకా యెందరో వున్నారు. వారి సాయాని కెదురు చూస్తున్నాము.

ఈనెలలో ప్రబుద్ధాంధ్రను సత్కరించినవారు:—

౧. నరహరిశెట్టి వేంకటరత్నంగారు
రాజమండ్రి ౧౫-౦-౦

౨. మామిడిపూడి వేంకటరంగయ్యపంతులుగారు ఎం.ఏ.
ప్రిన్సిపాల్ యునివర్సిటీకాలేజీ, వాల్తేరు ౫-౦-౦

౩. పనుమర్తి వీరభద్రస్వామిగారు బి. ఏ. ఎల్. టి
మునిసిపల్ చెయిర్మన్, విజయనగరం. ౫-౦-౦

౪. డాక్టరు కే. ఎస్. ప్రసాదరావుపంతులుగారు
వింజమూరు ౫-౦-౦

విశేషచందాలు

ప్రబుద్ధాంధ్ర చందా ఒకరూపాయకంటె హెచ్చుచెయ్యడం యిష్టంలేదు. అయితే ప్రబుద్ధాంధ్ర సేవగురించి ఒక్కరూపాయ మాత్రమే యివ్వడం యిష్టంలేక కొందరు విశాలహృదయులు విశేష చందాలు ఇస్తున్నారు. ఇలాగ విశేషచందా లిచ్చినవారు:—

౧. తలిశెట్టి రామారావుగారు ఆర్టిస్టు.
బి. ఏ. బి. ఎల్. వకీలు, పార్వతీపురం ౩-౦-౦

చరకసంహిత

చికిత్సాస్థానము మాచే ఇదివరకు ఆంధ్రీకరింపబడి యిపుడు ద్వితీయ ముద్రణమగుచున్నది. మిగిలిన ఆరు స్థానములను ఆంధ్రీకరించి, స్థానషట్కమనే పేరుతో ఒకే పుస్తకరూపమున ప్రచురించితిమి. గ్రంథములన్నియు కొలదిదినముల క్రిందటనే తయారైనవి. వెంటనే ఆర్డ రిచ్చువారికి తగినసౌకర్యముగా లభింపగలవు. చరకసంహిత నంతను నేనే పూర్తిగా ఆంధ్రీకరింపదలచి మిగిలిన సూత్రస్థానమునుగూడ ఆంధ్రీకరించి కొద్దిరోజులలోనే ప్రచురింపబోవు చున్నాడను. గ్రంథము పూర్తి కాకుండా ఆర్డరిచ్చువారికి తగుసౌకర్యములతో లభింపగలదని అందరికీ తెలిసిన విషయమే. మా యితరపుస్తకములును, మా 250 రకముల మందులును ఎల్లప్పుడును సిద్ధముగా నుండును.

డాక్టరు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, బెజవాడ.

ఆధునికాంధ్రవాఙ్మయం—తరవాయి

నరహరిశెట్టి వెంకటరత్నంగారివి

ఆంధ్రహృదయము	౦	౮	౦

మంగిపూడి వేంకటశర్మగారివి

ముష్టికత	౦	౮	౦
నిరుద్ధభారతము	౦	౪	౦
బాలవితంతువిలాపము	౦	౪	౦
భీష్మునిచరిత్ర	౦	౧౨	౦
సాధుసంకీర్తనము	౦	౬	౦
కోయిల పాటలు	౦	౪	౦
వీరమతి నాటకం	౦	౧౨	౦
సహకారవిజయం	౦	౧౨	౦

కర్లపాలెం కృష్ణారావుగారివి

వివేకానంద నాటకము	౦	౧౨	౦
మల్లెపూలు	౦	౧౨	౦
వ్యాసమంజరి	౦	౧౨	౦
ఆంధ్రదేశము మొదటిభాగం { (యూనివర్సిటీ	౦	౧౨	౦
ఆంధ్రదేశము రెండవభాగం } పోటీకి వ్రాసినవి)	౦	౧౨	౦

పెనుమర్తి వేంకటరత్నంగారివి

రత్నాపణము (ఖండకావ్యాలు)	౦	౮	౦

త్రిపురనేని రామస్వామిచౌదరిగారివి

సూతపురాణము ద్వితీయాశ్వాసము	౧	౦	౦
సూతపురాణము ద్వితీయాశ్వాసము	౧	౦	౦
సూతపురాణము చతుర్థాశ్వాసము	౧	౦	౦
కురుక్షేత్ర సంగ్రామము	౧	౦	౦
శంబుకవధ (ఉత్తరరామచరిత్ర)	౦	౧౨	౦
కుప్పుసామిశతకము	౦	౨	౦
వివాహవిధి	౦	౧	౦

ఆంధ్ర శేషగిరిరావుగారివి

కేయూరబాహు చరిత్రము (వచనము)	౦	౮	౦

బొడ్డు బాపిరాజుగారివి

విపంచి (ఖండకావ్య సంపుటి)	౦	౩	౦

వివేకవర్ధనీ గ్రంథమాలవారివి

మధుమురళి (ఉమర్ ఖయ్యాం)	౧	౦	౦
అంపశయ్య (నాటకము)	౧	౦	౦
పాండవాంకురము (నాటకము)	౧	౦	౦

వేటూరి ... ఓకుమళ్ల అచ్యుతరావుగారివి

విజయనగరసామ్రాజ్యమందలి ఆంధ్రవాఙ్మయచరిత్రము	౨	౦	౦

విశ్వసాహిత్యమాలవారివి

లియో టాల్స్టాయి	౦	౩	౦

కలాభివర్ధనీ పరిషత్తు రాజమండ్రి

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతము



జీవామృతము బలహీనతవలన జనించు రుగ్మతలను ఆటంకపరిచి, దేహమునకు సంపూర్ణ ఆరోగ్యమును, రక్తవృద్ధి, నరములకు పటుత్వము, కండపుష్టిని, భీమబలమును, తేజస్సును, జ్ఞాపకశక్తిని వృద్ధిపరచును.

జీ వా మృ త ము

ఆరోగ్యమును పునఃప్రతిష్ఠింపగల ప్రాణదాత

బాలభాస్కర

బి డ్డ ల

లి వ ర్ & స్ప్లీ న్

వ్యాధులకును, ఇతర ఉదరసంబంధమైన వ్యాధులకు సిద్ధౌషధము.

వ్యాధుల వివరములు తెలిపిన మంచి సలహా లొసగబడును.

క్యాటలాగు కోరువారికి ఉచితము.

ఆ యు ర్వే దా శ్ర మ ము

పోస్టుబాక్సు 287, మదరాసు.



ఆధునికాంధ్రవాఙ్మయం—తరవాయి

నాళం కృష్ణారావుగారివి	రూ.	అ.
తేనెచినుకులు	౦	౮
పాలతరగలు	౦	౮
గోగీతము	౦	౨
పైడిలేడి	౦	౨
ముద్దు	౦	౪

పూజాపుష్పమాలవారివి

చాకిరేవు	౦	౮
శాపబిందువు	౦	౮

రావుసాహేబు గిడుగు రామమూర్తి పంతులుగారివి

వ్యాససంగ్రహం	౩	౮
గద్యచింతామణి	౧	౮
బాలకవిశరణ్యము	౧	౮
వ్యాసావళి	౧	౦
ఆంధ్రకవిభిషక్కుల భాషాభేషజము	౧	౦

వ్యాసకుటీరంవారివి

జన్మభూమి నాటిక	౦	౪
ప్రేమాంజలి—పంచమదంపతుల చరిత్రం		౫
శుభోదయము	౦	౩
శ్రీ వివేకానంద సందేశము	౦	౨
సుగుణాకరము	౦	౧౪
తూలిక	౦	౧౦
ఆత్మజ్యోతి	౦	౮
సంధ్య	౦	౬

ఉన్నవ లక్ష్మీనారాయణగారివి

మాలపల్లి	౩	౦
నాయకురాలు	౧	౦
సంగీతనాటకావళి	౦	౧
పోది	౦	౧
భావతరంగాలు	౦	౧
హరిజన నాటకము	౦	౧

వజ్ఝల వేంకటేశ్వరకవిగారివి

నాకాభంగము	౦	౧౨

గోల్కొండ పత్రిక వారివి

గోల్కొండకవుల సంచిక	౨	౦
ఉచ్ఛల విషాదము	౦	౧౨
రెడ్డికులనిర్ణయచంద్రిక	౧	౪
సంఘోద్ధరణము	౦	౬
కర్నూలు రాజవంశావళి	౦	౨
రఘునాథ్	౦	౧ ౬

మారేమండ రామారావుగారివి

భారతీయ విద్యాచరిత్రము	౦	౧౨
శ్రీమధ్వాచార్యులవారి చరిత్ర	౧	౦

భావరాజు వేంకటకృష్ణారావుగారివి

విదేశయాత్రికులు—పాశ్చాత్యాంధ్ర దేశము	౧	౪
ప్రాచీనాంధ్ర నౌకాజీవనచారిత్రం	౧	౦

కవితాసమితివారివి

వైశాఖి—వార్షిక సంచిక	౧	౦
ఉత్కళపతనము నాటకం	౦	౧౨
ప్రభవ—ఖండకావ్యాలు	౦	౮
మాతృపూజ పద్యఖండాలు	౦	౪

స్థానాపతి రుక్మిణమ్మగారివి

పూలమాల—ఖండకావ్యాలు	౦	౪

ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారివి

వ్యాసావళి	౦	౪
తెనుగు వీణ, పాటలు—పద్యాలు	౦	౨

కూచి నరసింహంగారివి

ఆత్మసంయమము—అమితవిషయాసక్తి	౦	౬
అనుబంధము	౦	౩

వడింపల్లి వేంకటహనుమంతరావుగారివి

సాహసిక—నవల	౦	౧

సహదేవ సూర్యప్రకాశరావుగారివి

మునిమాపు	౦	౧౨
వకుళమాల	౦	౧౨

శ్రీ. స్వర్ణవల్లిగారివి

వినోదశిల్పము	౧	౪

ఆంధ్రరత్నగ్రంథమాలవారివి

సుందరి	౧	౦

మద్దులపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

చతుర్దశవసుచరిత్ర	౦	౮
సుభాషితములు	౦	౧

పార్నంది రామశాస్త్రిగారివి

శ్రీమహాభారత విమర్శ	౦	౮

రాయసం శేషగిరిరావుగారివి

కౌతమూనా (నాటకం)	౦	౧౨

రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారివి

నాటకోపన్యాసములు	౦	౧౨

సాహితీ సమితివారివి

సఖి. మొదటిసంపుటం నాలుగు సంచికలు. కాలికోబయిండు.	౩	౧౨

శ్రీ. శఠకోపాచార్యులుగారివి

జగత్కథ (వెల్సు వరల్డు హిస్టరీ)	౩	౦
శాంతాజీవితము	౦	౧౦

మొసలికంటి సంజీవరావుగారివి

[illegible] చరిత్ర	౦	౧౨
[illegible]	౦	౧౨
[illegible]	౦	౫

మునిమాణిక్యం నరసింహారావుగారివి

కాంతం కథలు	౧	౦
నేనూ మా కాంతం	౦	౪
వక్రరేఖ	౧	౦
ఉపాధ్యాయుడు	౦	౮

రం. లక్ష్మీనరసింహంగారివి

వ్యాసవిహంగము	౦	౪

నడింపల్లి జగన్నాథరావుగారివి

ఆంధ్రమహాసామ్రాజ్యము (సాదా)	౧	౪
క్యాలికో ఉత్తమప్రతి	౨	౮
Age of Mahabharata	1	0

చెలికాని సత్యనారాయణగారివి

జపగంటలు	౦	౮
రహస్యరేఖ	౦	౮
చక్రపాణి	౦	౮

గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారివి

వోటు	౦	౧౦
మూగరాజు	౦	౪
నీతిధర్మము	౦	౪
సంపూర్ణస్వరాజ్యము	౦	౪
శ్రీరామచరిత్ర	౦	౮
ప్రపంచచరిత్ర (గ్రీసు)		
౧ మొదలు ౩ భాగాలు		
భాగం ౧కి	౦	౮
నాలుగవ భాగము	హాజరులేదు	
Neglected Emperorpoet	0	8
Spiritual Swadesi	1	0
Age of Vemana	0	6

మార్కండేయభవనం వారివి

సచ్చిదానందం (యునివర్సిటీ పోటీకి వ్రాసిన నవల)	౧	౦
కథాకావ్యము (పద్యాలు)	౦	౧౨
కథాకావ్యము (వచనం)	౦	౧౨

వెంపటి సత్యనారాయణగారివి

ఆశ్చర్య సార్వభౌముడు	౦	౮

వలయువారు, కలాభివర్ధనీ పరిషత్తు. కలబరగి వారి యింట్లో, ఇన్నీసు పేట రాజమండ్రి అని రాసికోవాలి.



"ఆచార్య[illegible]...... ...అభా[illegible]......"

సుబ్రహ్మణ్యశాస్త్రి—[illegible]

[illegible]గా, టార్చిలైటు వూపుకుంటూ [illegible] [illegible]—[illegible] [illegible]నను [illegible] యేదో [illegible]నూ, తెల్ల[illegible]నూ [illegible]డగా "[illegible] బాబోయ్" అంటూ [illegible] [illegible]గా, రెండో [illegible], [illegible] [illegible]. "[illegible]డా?" అంటూ [illegible]డే, అలాగే, [illegible]యాము

ఇద్దరికీ రెండు నిమిషాలదాకా వూపిరాడలేదు.

"ఏమిట్రా అదీ?"

"......................"

"మాట్లాడ వేమిరా!"

"..........దె—య్యం—రా"

"లైటు వెయ్యరా"

"..........మీద పడిపోతుందిరా"

"......................"

"......................"

"పరుగెత్తుకు పోదాం!"

"వద్దు వద్దు, వెనక్కి పోదాం"

"నీమొగంలాగేవుంది. అదేమిట్రా మన యిల్లూ!"

"[illegible]"

"[illegible]!"

"[illegible]—[illegible]—తెల్లగా—[illegible]—"

"[illegible]"

"[illegible]"

"[illegible] లైటు [illegible]స్తుంది"

"బాబోయ్!"

"[illegible]......ఇలా తే"

"[illegible]......[illegible] నేమిటీ?......

......[illegible]. [illegible] వచ్చి మీద పడిపోతే!"

"[illegible] రాలేదూ!"

"......................"

"లైటు నాచేతికిచ్చి [illegible] నీకంత భయమైతే"

"నీకు మాత్రం మహా—మహా—ధైర్యం యేడి సిందా యేమిటి!"

"నీలాగ ఆడారి పెద్దమ్మ ననుకొన్నావా యేమిటి నేను! లైటు నాకిచ్చెయ్యి ముందు"

"చంపుతావురా నువ్వు"........."

" .... .. ఎవరో ముంచివి చెప్పకు కట్టేశారురా"

"చంపేసి —శవాన్ని ఉరేశారు"

"రక్తం మరక లేదే మరి?"

"పీక పిసికి చంపేసి వుంటారు"

" ...."

"సగ్గింక వెడతానా యేమిటి?.........వారేయ్!"

"....... ... ఆడదో మొగాడో కూడా తెలవడం లేదు. కారులో వెనుకనున్న వాళ్లు చూడలే దనుకుంటాను"

"కారులో యెక్కితే మాత్రం మహా ధీరు లయిపోతారా యేమిటి వాళ్లు? అసలు కారులో తిరిగే వాళ్లని మనలాగ చీకట్లో నడవ మనూ చూద్దాం. ....మనం కనక యిలాగ ధైర్యంగా నుంచున్నాం గాని—కారు చూశావా యెలాగ మేఘాల మీద యెగిరి పోతోందో? ఇలాంటి దేమనా తటస్థిస్తే వుంజాలు తెంచుకు పారిపోడానికి గాని, మన దద్దమ్మల ప్రయోజకత్వాని కసలు కార్లెందుకురా?"

"కట్లు విప్పుదాం రా"

"ఏడిసినట్టుంది. అర్థరాత్రివేళ శవాన్ని ముట్టుకుంటావా యేమిటి? చలికాలం—"

"బతికే వుందేమోరా పాపం"

"నాలైటు నా కిచ్చేసి............యిక నీయిష్టం వచ్చినట్టు తగులడు........."

"నన్నొక్కణ్ణీ విడిచిపెట్టి వెళ్లిపోతావుట్రా?"

"అయితే, మరి, నాతో రేదు"

".........బతికే వుంటే కట్లు విప్పకపోతే ప్రాణాలు పోతాయిరా పాపం"

"నీకర్మం,............నా కేం?"

"వారేయ్.........అయితే వొక్కడవూ వెళ్లు చూద్దాం మరి"

"............రారా నీ మొగం తగలెయ్యా"

"లైటు నాచేతికిస్తే"

".........వుచ్చుకో మరి"

"నువ్వెక్కడున్నావో నాకు కనపడ్డం లేందే. లైటు వెయ్యరా"

"మాటనవ్వణ్ణి పట్టి రాలేవూ?"

"అయితే నీ మొగానికి లైటెందుకూ?"

"నీకు మహా కావాలి కామోసు.........వోస్!"

"ఇక నడు"

"నుంచో.........నువ్వు నా వెనకాల వుండు"

"ఇద్దరం సమానంగా వెడదాం"

" ....గగ్గిరసా నడవరా"

పదడుగులు వెళ్లాక యిద్దరూ పరుగు లంకించుకున్నారు.

౨

"మీధర్మశాస్త్రాలూ మీరూ—అంతేనా యింటో వాళ్లెవళ్లేమయితున్నారో యేమనా చూడ్డం వుందా?"

"ఎవళ్లకేం వచ్చిందీ యిప్పుడూ?"

"చెరువుగట్టుకి వెడతా నంటూ వెళ్లి అమ్మాయి యింకా రాలేదు"

"ఒక్కత్తినీ యెందుకు వంపావ్?"

"మీచెల్లెలు కూడా వెళ్లిందండీ"

"ఇంకెందుకూ బెంగ? రాకపోతారా యేమిటి?"

"అప్పుడే గంటయిం దండీ వెళ్లి"

"నువ్వు కూడా వెళ్లలేకపోయావా?"

"బాగానే వుంది మీధోరణి.............వొకమాటలా వెళ్లిరండీ"

"పెద్దా డేం చేస్తున్నాడూ?"

"అత్తవారింటికి వెళ్లాడు"

"ఏడిసిన ట్టుంది. దీపాలుపెడితే పెళ్లాం తప్ప మరేమీ అక్కర్లేదు వాడికి. మూడోవాణ్ణీ, నాలుగోవాణ్ణీ లేపి, వెళ్లి చూసిరమ్మను"

"కుర్రకుంకలు—"

"కాఫీకి డబ్బులు పారేస్తే యిప్పుడు మండపేట వెళ్లి రాగలరు వాళ్లు.........కాకపోయినా, తోలెడు దూరాన్నుంచి ధర్మసందేహం తీర్చుకోడానికి పెద్దమనిషి

వచ్చి కూచుంటే—రత్నాల్లాంటి రుషివచనాలు దొరు కుతూ వుంటే— వొక్క క్షణం వోపికపట్టు, అప్పటికీ రాకపోతే ఆలోచిస్తాను”

“బాగానే వుంది మీశాస్త్రం—”

“పోనీ వెళ్లి చూసివద్దాం రండీ”

“మిమ్మల్ని కూడా శ్రమ పెట్టా లని చూస్తున్నాను”

“ఫరవా లేదు లెండి. చాకలిపేట దాటితే చెరువే కాదూ? మరి లేవండి”

“లాంతరీలా పడెయ్యి”

“వాళ్లే పట్టుకువెళ్లారు”

“తేడిసినట్టుంది. ఇక వాళ్లకేం భయమూ!”

“అదేమిటండీ దేవతలికి పంచాంగం చెబుతారూ!”

“అయ్యా, నిమిషం, బయులుదేరండీ”

ఇద్దరూ లేచి, తలుపు తెరుచుకుని వీధిలోకి వచ్చారు. అప్పుడే యువకులు కూడా అక్కడికి వచ్చారు.

“నాన్నా!”

“సూరిగా!”

“నేనే......చెరువు అవతల యెవరోవొక మనిషిని చంపేసి, తాటిచెట్టుకి కట్టేశారు నాన్నా”

“ఏమిటీ?”

“శరీరం వొక్క అంగుళ మేనా కనపడ్డం లేదు. అంతటా గుడ్డ కప్పేసి తాళ్లు బిగించేశారు. ఆడదో మొగాడో కూడా తెలవడం లేదు”

“మీ రెందుకు చూశారూ అంత వరకూయించీ?”

“నేనా యేమిటి? సుంచుని—దగ్గిరికి వెళ్లి—చూశీ దాకా చంపాడు బావ. పైగా కట్లు విప్పుదా మంటాడు”

“ఔనట్రా లచ్చిగా?”

“ఆమనిషి బతికే వుందేమో చూద్దాం అన్నాను మామయ్యా!”

“ఏడిశావు నీయింగ్లీషు చదువూ నువ్వూనూ...... అయితే అయింది యిక ఆవూసు పైకి చెప్పకండి, సాక్ష్యం వేసి పోలీసువాళ్లు—అసలు, వాళ్లు, మిమ్మల్ని కేసులో కూడా యిరికించగలరు”

“అంచేతనే నేను “పోదాం, పోదాం” అంటూ మొంతపోరినా అరగంటదాకా సుంచోపెట్టాడు బావ”

“ఒక్క కొడు కని, గారాం చేసి వాణ్ణిలా తయారు చేసింది వాడి అమ్మ. అనుభవిస్తారు లే......అయితే అత్తా, రత్తీ కనపడ్డారా మీకు చెరువుగట్టుమీద?”

“లేదు నాన్నా!”

“లాంతరు కూడా పట్టుకువెళ్లారురా”

“ఎక్కడా అగికి జేనా లేందే”

“అయితే యేమయిపోయినట్టూ?”

“.....................”

“.....................”

“ఎంత సేవయిందీ వెళ్లి?”

“గంట పైగా అయిందిట. ఇప్పుడు చెప్పి యేడిసింది మీఅమ్మ”

“అయితే చూసివద్దాం, రా, మామయ్యా”

“మహామహా మొనగాడవు కదా నువ్వు వెళ్లి చూసి రాలేవూ?”

“......కట్టుళ్లలో వున్న మనిషి మా అమ్మ యేమో”

“అయితే రత్తి యేమయిపోతుందీ?”

“రత్తమ్మ కనపడలేదు నాకు”

“మీఅమ్మ మాత్రం కనపడి యేడిసిందా యేమిటి నీకు?”

“అయ్యా, ఏంచెప్పడానికీ వీలు కనపడ్డం లేదు. తొరగా వెళ్లి చూసిరావడం మంచిదీ”

“వెళ్లివాళ్లు వెళ్లినదారినే యింటి కేడవరాదూ? ఈదిక్కుమాలిన ఆడాళ్లు కభుర్లు పెట్టుకుని—అవతల వీధినే వస్తున్నారో, మరో బయటికే పోయారో...?”

“చూస్తాం కాదూ?

“అయితే పదండి. రా రా లచ్చిగా. నువ్వు కూడా రా రా సూరిగా. ముందు మీరద్దరూ వెళ్లి నలుగురు చాకళ్లను లేపండి”

ముందు యువకులు దారితీశారు. తరవాత వేంకట శాస్త్రీ, పరదేశీ ధర్మచర్చ చేసుకుంటూ బయులు దేరారు.

3

[illegible] "వానే అమ్మా" అంటూ లచ్చన్న, "ఏమేవ్ [illegible]" అంటూ [illegible] పెదబొబ్బ పెట్టారు. [illegible] [illegible]" అన్న, "[illegible]" అని, [illegible] శాస్త్రి [illegible] కేకలు వేశాడు. [illegible] "[illegible] గారూ! అమ్మాయీ, [illegible]మ్మా" అని [illegible] పిలిచారు.

కాని, ఎవరికీ, దేనికీ జవాబు లేదు.

[illegible] మనన్న [illegible] లచ్చన్న [illegible] [illegible] లైటు [illegible] నూరన్న నడిచాడు. తరవాత చాకళ్ళు, వాళ్ళ తరవాత [illegible] నడిచారు.

ముందు, [illegible], [illegible] చెప్పించి చూడగా ఆనాడు [illegible] సుభద్రమ్మ.

నోట్లో గుడ్డ ఉన్నాయి వొంటిమీద [illegible] లేదు.

అందరూ చటుక్కున [illegible], రోడ్డు మీద [illegible] లచ్చన్న [illegible] నీళ్ళు చల్లాడు. నూరన్న నోట్లో నీళ్ళుపొయ్య బోగా "బయటికి వెళ్ళిన మనిషి, స్నానంచెయ్యకుండా మంచినీళ్ళు పుచ్చుకొంటుందిట్రా అప్రాచ్యుడా?" అని దులుపుతూ శాస్త్రి, చెంబు వెనక్కి లాగేశాడు.

[illegible] వున్నట్లుండి పోకుండా, తన ప్రజ్ఞవల్ల ప్రాణాలు నిలుపుకొని వున్న సుభద్రమ్మ, వొక్క అరగంటకి లేచికూచుని, తనవాళ్ళ సందర్శి చూసి ఏడ్చ మంది.

"రత్తమ్మ వొదిన యేదే అమ్మా?"

"లేదా?",

"లేదు."

"లేనుకుపోయారు కామోసురా నాయనా"

"ఎవరూ?"

అంతా [illegible]. లచ్చన్న కడుపులో రాయి పడింది.

"[illegible] [illegible] [illegible] అంట్లో [illegible] [illegible] [illegible] [illegible] మనుషులు [illegible] తురకలు [illegible] చెప్తూ [illegible] స్మృతి తప్పిపోయింది"

"తురకలు—"

"అందులో వొకడు కొండలరాయుడి అరుగుమీద మిఠాయికొట్టు సాయిబులా వున్నాడు"

గొంతుకు కూచుని వున్న లచ్చన్న కూలబడిపోయాడు. శాస్త్రి నిర్విణ్ణుడయిపోయాడు. నూరన్న కొంచెం [illegible]గా చూశాడు. పరదేశి కొంచెం దూరంగా జరిగాడు.

అప్పుడు లచ్చన్న, నూరన్న కేసి చూస్తూ "కారులో వెళ్ళినవాళ్ళు [illegible]మాట" అనగా, నూరన్న "[illegible].. పొడిచేస్తును" అంటూ గభీమని లేచి నుంచున్నాడు.

౪

లచ్చన్నా, నూరన్నా వెళ్ళి కొండలరాయుణ్ణి పిలవగా "పొలం వెళ్ళాడండి" అని చెబుతూ, అతని తల్లి పార్వతమ్మ తలుపు తీసింది.

"మీ అరుగుమీద మిఠాయికొట్టు సాయిబు వుండేవాడు కాదూ?"

"అవునండి"

"ఇప్పుడున్నాడా?"

"లేడండి"

"ఏమయిపోయాడూ?"

"నాలుగురోజులక్రిందట సామానంతా పట్టించుకుని రాజమండ్రం వెళ్ళిపోయాడండి"

"మళ్ళీ రాలేదూ?"

"ఇవాళ వచ్చాడండి. కాని బాకీలన్నీ వసూలు చేసుకుని వందలడ్డాక మాయింటో భోంచేసి వెళ్ళిపోయాడు"

ఇది విని లచ్చన్నా, నూరన్నా మొగమొగాలు చూసుకున్నారు.

"ఎందుకండీ అబ్బాయిగారూ?"

ఎవరూ జవాబు చెప్పలేదు.

"మాట్లాడరేమండీ!"

చెప్పడమా మానడమా అనే సందేహం తీరక నూరన్న, అలాగే మిడుతూ మిడుతూ చూస్తూ నుంచోగా, జరిగిందంతా చెప్పి, లచ్చన్న, గుమ్మం దిగాడు.

"అసలు కూడదు కానండీ, మీ బేవ్మాల యింటో ఆడ పిల్లలు పుట్టగూడదండబ్బాయిగారూ"

"....................."

"వారం రోజులనాడు రత్తమ్మగారు మాయింటో కూచుని నాతో చెప్పుకుని వెక్కి వెక్కి యేడ్చారండి పాపం"

"ఎందుకో?"

"అమాన వెళ్లాక బుర్ర గొరిగించెయ్యడానికి రామేశ్వరం ప్రయాణం పెట్టుకున్నారుట కాదండీ?"

"అవును... మా అమ్మా, నేనూ, మా అత్తా వద్దు మొర్రో అన్నాం. మా రత్తమ్మవదిన యే చెర్లోనో, నూతిలోనో పడి చచ్చిపోతా నంది. కాని మా మామయ్య బలవంతాన ప్రయాణం స్థిరపరిచాడు"

"ఇప్పు డావని చేయించకపోతే కులం చెడుతుందా యేమిటి లచ్చబ్బాయిగారూ?"

"మొగుడు చచ్చినవాళ్లకి, మాయిళ్ళ, జుట్టు పనికి రాదు మీలోలాగ"

"పూరుకోండి నూరన్నగారు, నేర్చుకు పోయారు. ఈమని శాస్త్రుల్లుగారి కూతురికి తీయించారా? యనమండ్ర వెంకయ్యగారి మనమరాలి నేంచేశారూ? ప్రభల వెంకప్ప—"

"వాళ్లు మా అంత గొప్పవాళ్లా!"

నూరన్న యిలా అనేటప్పటికి లచ్చన్న తిరగబడి చూశాడు.

"ఇరవై యేళ్లు నిండని పిల్లకి బుర్ర గొరిగించడం— ఏం బేవ్మాలు పోగస్తున్నారూ నూరన్నగారూ" అంటూ పార్వతమ్మ యీసడించింది.

నూరన్నకి తురకలమీద కంటే పార్వతమ్మ మీద యెక్కువ కోపం వచ్చింది.

అప్పుడు, లచ్చన్న మళ్లీ గుమ్మం ఎక్కి అరుగు మీద కూచుని, "ఏమైనా అందా, పూరికేనే యేడిచిందా మా వదిన?" అని అడిగాడు.

"బేవ్మాల యింటో ఆడదై పుట్టడంకంటే చాకలాళ్ల యింటో గాడిదై పుట్టడం మంచి దంటూ యేడ్చారండి పాపం"

"ఊ—హూ"

"అది విని సాయిబాబు, మళ్లీ పెళ్లి చేసుకోరాదా అన్నాడండి. దానికి అలాచేస్తే మావాళ్లు బతకనిస్తారా!" అని జవాబు చెబుతూ రత్తమ్మగారు ఇంటికి వెళ్లిపోయారు"

"సాయిబాబుతో మళ్లీ యెప్పుడేనా మాట్లాడిందా!"

"మాయింటికి మజ్జిగ కోసం వచ్చినప్పు డల్లా సాయిబాబు పలకరించి యేవో జాలిగా మాట్లాడుతూ వుండేవాడు. రత్తమ్మగారు కళ్లలో నీళ్లు పెట్టుకుని వెళ్లి పోయావారు"

లచ్చన్న నూరన్న కేసి చూసాడు. నూరన్న, పార్వతమ్మని పులుకూ పులుకూ చూస్తూ "మా రత్తిని సాయిబాబుతో యెందుకు మాట్లాడనిచ్చావు నవ్వూ!" అన్నాడు.

"ఇది బాగుందండోయ్! మీ చెల్లెలుగారు యెవరితోటీ మాట్లాడకుండా చూస్తూ కూచోడమేనా యేమిటండి మా పని!" అని ఝుణాయించి బదులుచెప్పింది పార్వతమ్మ.

నందు మళ్లాక "యీకొట్టలో పార్వతమ్మ కూ... వుంద" అంటూ నూరన్న అగ్ని వలె... పోయాడు. లచ్చన్న, నూరన్న కేసి, ... ఇక శాంతిం పోయే వాడిచూపు చూశాడు.

"ఇక వాళకేం శాంతించడం. ఈవ్యవహారం యేమిటో తేలిపోయాక వాళ్లకి వుద్వాసన తప్పదు"

"మీతో మంచి వచ్చినా కష్టమే చెడ్డ వచ్చినా కష్టమే. ఎవళ్లతోటీ సుభావంగా వుండడం చేతకాదు మీకు. ఇష్టం వస్తే నెత్తికెక్కించుకోవడమూ, లేకపోతే పాతాళానికి—"

"పాతాళానికి తొక్కెయ్యకపోతే, ఆకపిల్ల వున్న కొంపగదా, యిలాంటి వుండాఖోరు లుంటే మర్యాదా నిలుస్తుందా ?"

"......................"

"అసలు, తల్లే వాడికి మద్దతు చేసివుంటుంది"

"వూరుకోండి, యెవరేనా వింటే నవ్విపోయారు. బ్రాహ్మణయింటో పుట్టిన ఆడపిల్ల గవర్నరేనా కొడుకుని మొనగాడని మీదకి వుసిగొలుపుతుంది టండీ ?"

"మన మంతా కాకినాడ వెళ్లినప్పుడు, అది, తన కొడుక్కి, తల అంట మని పురమాయించింది కాదూ అమ్మాయినీ ?"

"ఏదో యాదాలాభంగా అని వుంటుం దప్పుడావిడ. ఇక అల్లరి చెయ్యకండి, నిజ మయినా, అబద్ధ మయినా మనకే తలవంపులు"

"నోరుముయ్యి, ఆవేషా లిక నాదగ్గిర సాగవు"

"ఏమో ఏంచేసుకుంటారో యిక మీయిష్టం...... చెప్పిన కొద్దీ మరీ బిరబిగుస్తారు మీరు......ముక్కు వచ్చు లారని కన్నకూతురికి నంచున్న పాళంగా జుట్టు తీయించేస్తా నని కూచున్నారు మీరు. ఇక మీరు చెయ్యలేని దేంవుంది ?"

"......................"

"మీరంత మొండిపట్టు పట్టకపోతే మన కివ్వాళ దీని వ్వలు వచ్చి వుంటాయా ?"

"అయితే, అంచేత, 'రత్తే సొంతంగా లేచిపోయిం దంటావు నువ్వు ? కాదూ ?"

"చాల్చాలు. కన్నకూతు రనేనా లేకుండా ఆపాడు మాట లేమిటండీ ?"

"అలాగేనోయ్ ! చూస్తూ వుండు, ఏది యెలా జరిగిందో నీకే తెలిసిపోతుంది కొద్దిరోజుల్లోను"

"ఏమిటండీ తెలిసిపోయిందీ? మీరు వెయ్యి చెప్పండి, లక్ష చెప్పండి, అమ్మాయి అలాంటి మనిషి యెంతమాత్రమూ కాదు. దాని ఘామేదా మీకేం తెలుసునూ ? అదెంత బాధపడుతోందో, యెంతగా యేడుస్తోందో— అదిగో సూరన్న వచ్చాడు. అమ్మాయి కనపడిందా నాయనా ?"

"ఆ"

"ఆ అంటే ? కవిత్వం యేదుస్తా వేమిటి తొరగా చెప్పక ?"

"చెల్లాయి రాజమహేంద్రవరంలోనే తురకల యింటో వుంది"

"వుందా నాయనా, ఎక్కడుందీ ? నాతల్లి ప్రాణాలతో వుందా యింకా ?"

"వుండూ .....ఏమిటా యేడుపూ ?............ వాణ్ణి చెప్పనియ్యవేం!"

"నువ్వు చూశావుట్రా అబ్బాయీ!"

"లేదమ్మా"

"అసలు, నీ కెలా తెలిసిందోయి వెధవాయీ అది రాజమహేంద్రవరంలోనే వున్నట్టు!"

"సర్కిల్ ఇనస్పెక్టరుగారు చెప్పారు. ఆయనకీ తురకల గురువుకీ స్నేహముట. ఆయన, ఆయ న్నడిగితే నిజం చెప్పేశారుట"

"ఏమిటో ఆనిజం!"

"అదంతా నాకు చెప్పలేదు. ఇనస్పెక్టరుగారు నిన్ను తీసుకురమ్మన్నారు"

"నే నెందు కింకా? అది తురకల యింటో వున్నాక యిక చచ్చేం, బతికేం ? కని విరగడ అయిపోయింది యిక వూరుకోండి"

"అయ్యో, అయ్యో, మీకు వచ్చిన యేళ్లెవరికి వచ్చాయండీ? అమ్మాయిని విడిచిపెట్టి వూరుకుంటారుటండీ ?"

"లేకపోతే తురకల యింటో వున్నదాన్ని మళ్లీ కొంపకి తీసుకురమ్మంటావూ!".

"అది కులం చెడిందో లేదో మన కేమీ తెలవలేదు కదా నీ కీ తొందర రెందుకు నాన్నా!"

"ఓరి చచ్చుపెద్దమ్మా, తురక లింకా దాని కులం నిలవనిస్తారా? దాన్ని తీసుకు వస్తే పూరంతా మనకి వెలి వెయ్యరూ? పరువూ ప్రతిష్ఠా యేమైనా దక్కుతాయా? వలుగురికీ మొగం చూపించగలమా? వంశం—"

"అందు కేమంటా రండీ?"

"ఏముంది అనడానికి? గప్‌చుప్‌గా వూరుకోండి. అది పుట్టలే దనుకోండి"

"చూశారా, చూశారా? మీది కడుపా చెరువా? పిల్ల బతికివుండగానే విడిచిపెట్టేస్తారు టండీ?......ఎంత కర్మం వచ్చిం దండీ?.........పోనీ మనం వెడదాం పద నాయనా"

"ఓ! నీయిష్టం. నువ్వు వెళ్లినా సరే, వెళ్లి తురకల యింటో విందు కుడిచివచ్చినా సరే; కాని యింటికి వచ్చాక మాత్రం నాలిక తెగకాల్చి, పంచగవ్యప్రాశన చేయిస్తాను నీచేత, జ్ఞాపకం పెట్టుకో"

"తరవాత మీ రేం చేసినా సరే, ముందు నేను చూడకుండా వుండలేను సుమండీ! నాఅంత మనిషి. మొగు డలాగా లేదు, తల్లిపీనుగు నని చెప్తూకూటూ నేను బతికివుండి కూడా—నీకెన్ని పాట్లు వచ్చాయే మాతల్లీ!"

"నువ్వు, ఏను. మొత్తుకో. కాని యేమీ లాభం లేదు. నన్ను మాత్రం రమ్మనకు"

"నువ్వు రాకపోతే యెలాగ నాన్నా!"

"రాకపోతే నువ్వేం చేస్తా వోయ్ ని–ర్భా–గ్య–దా–మో–ద–ర–చ–క్ర–వ–ర్తీ!........."

"అదేమిటండీ, వాణ్ణలా కొట్టబోతారూ? మతి పోయిందా యేమిటి మీకూ!"

"నాకా మీకా?.........అది నాకూతురు కాదు. ....ఇక గింజుకు చావండి మీరు కట్టకట్టుకుని"

"మనం పోలీసులదగ్గిర ఫిర్యాదు చేశాం గదా, వాళ్లు రమ్మన్నప్పుడు వెళ్లకపోతే, కేసు యెమురు తిర గదూ నాన్నా!"

"ఓరి నీయిల్లు—నువ్వూ, లచ్చిగాడూ చేశా రిదం తాను. పోతే పోయింది వూరుకోండ్రా అంటే పోలీసులదగ్గిరికి తీసుకువెళ్లి, నాచేత అవాకులూ, చవాకులూ పేలించి—నా బ్రాహ్మణ్యానికి యెసరుపెట్టా రరోయ్ మీతలపళ్లు పగిలిపోనూ"

"అబ్బాయీ! మీనాన్న నలా గింజుకోనియ్యి. మనం వెళదాం పద"

"ఓసి నీకడుపు కాలా, నువ్వు వెళ్లి నేను రానన్నా నని చెబుతావా యేమిటే ఆయిన శ్మా్రవరుగాడితోటి? నువ్వెక్కడ దాపరించావే నాకు నీయిల్లు—"

"మమ్మల్ని తిడితే యేం లాంభం నాన్నా!"

"......అవును. మిమ్మల్ని తిడితే యేం లాభమూ? నీవంటి వాజమ్మలు నాకడుపున పుట్టాక—మరి పదండి"

౭

"మీకడుపున పుట్టిన బిడ్డ. ప్రాజ్ఞత వచ్చిన మనిషి. ఇష్టపడి తాను పాంతంగా వెళ్లలేదు. తురకలు బలవంతాన అన్నం నోట్లో కుక్కారు; గాని స్వయంగా వచ్చిమంచినీళ్లేనా పుచ్చుకో లేదు. మతంలో కలవడానికి సుఖసుఖాల పోవ్వకో లేదు. ఈక్షణందాకా మీకోసం—మళ్లీ మీయింటికి రావాలని యింకా యేడుస్తూనే వుంది. అలాంటి పిల్లని—"

"నేనేం చెయ్యగలను మహారాజా! ఋషు లలా నిర్ణయించారు. ధర్మశాస్త్ర లలా చెబుతున్నాయి. ఘటాశ్రాద్ధం చేసి ఆ బంధం వొదుల్చుకోవలసిందే; కాని యిక వేరే దారిలేదు"

"దీనివల్ల మన మతం క్షీణించిపోదూ?"

"క్షీణించడం, పెరగడం—వీట్లతో అవసరం లేదు ఋషులకు. వారికి మాత్రం స్వాతంత్రత యేడిసిందా యేమిటి, వేదం చెప్పినట్టు 'తూచా' తప్పకుండా నడుచుకోవలసిందే కాని!"

"తమ పిల్లల్ని బలవంతంగా యెవరేనా తీసుకుపోతే యితరమతాలవా రెవరేనా యిలా వూరుకుంటారా?"

"వాళ్ల మతాలూ వాళ్ల మతాలేనా? కాకపోయినా, యిలాంటి అక్రమాలను చేసినవాళ్లని మీపోలీసు లేమీ చెయ్యరేం?"

"సర్కారులో మేము కేసు పెడతాము. అధికార్లు తురకల్ని శిక్షించి మీపిల్లని విడుదలచేయిస్తా రనుకోండి, అయితే మీరు—"

"అది యిక మాపిల్ల కాదు"

"........................"

"దానికీ మాకూ సంబంధం పూర్తిగా తెగిపోయింది"

"అయితే, యిష్టం లేకపోయినా ఆవిడ తురక మతంలో వుండిపోవలసిందేనా?"

"దాని కర్మం అంతే. ఇక దాని బతుకలా వెళ్లిపోవలసినదే"

"ఇలాగే రోజూరోజూ మనమతం క్షీణించిపోతోంది"

"మతం క్షీణించడం వొక అపాయం కాదు, అది కలితీ కాకుండా వుంటే చాలు"

"కోట్లు వెలగల మాట అన్నా రండీ. మీలాంటి మహానుభావులు వుట్టడంవల్లనే మనం యీస్థితికి వచ్చాం ....మీకూతురికి—"అంగా దంగా త్సంభవసి" అన్నారే మీ వేదంలో, అలాంటి మీ—"

"అది యిక నాకూతురు కానేకాదంటే! కాకపోయినా, "అంగాదంగా త్సంభవసి" అనే రుక్కు పురుష విషయం కాని స్త్రీవిషయం కాదు. వేదమతంలో స్త్రీకి వూరూ పేరూ—యేమీ లేవు. అంతా పురుషునిదే ప్రాజాపత్యం"

"అంచేతనే వేదం అంటే మనవాళ్లకే—మీబ్రాహ్మలకి కూడా సున్నండీ—"

"వేదం అంటే అగ్నిహోత్రం అన్నమాట. దానికి చలనం లేదు"

"మీ చిన్నతనంలోవున్న చెలామణీ వుందా యిప్పుడు వేదానికి?"

"అది ప్రజల కర్మం గాని వేదానికి లోటు కాదు"

"అనుసరించేవాళ్లు లేకపోతే యిక వేదం యేమిటి, శాస్త్రం యెందుకు?"

"........................"

"ఇంతకీ, మీ అమ్మాయి—"

"మీరు మళ్లీమళ్లీ ఆమాట అనవద్దు. అది నాకూతురు కాదు"

"మీరు నాలిక కోసుకున్నా సరే, జంధ్యాలు తెంపుకున్నా సరే, ఆవిడ మీకూతురు కాకపోదు. ఇంతే కాదు. ఆవిడ్ని తురకయువకు డొకడు పెళ్లిచేసుకుంటాడు. అతను తప్పకుండా మీఅల్లుడే అనిపించుకుంటాడు. వారికి పిల్లలు పుడతారు. వాళ్లంతా మీమనమలే"

"........................"

"అంతటితో ఆగిందా? ముందుముందు మీమనమలే మీమతంమీద దండెత్తుతారు. మీఅమ్మాయే వాళ్లని దీవించి మీమీదకి పురికొల్పుతుంది"

"సర్కారంచేస్తున్నా రంటాను"

మీ రుషులో?"

"వారికిదేమీ అక్కరలేదు. దిక్కుమాలిన యీ చిల్లరవిషయాలకోసం వారు తపస్సు మానుకుంటారా? కాలం వ్యర్థం చేసుకుంటారా? అదీ కాక— వారు త్రికాలజ్ఞానసంపన్నులు. వారు చెప్పనేచెప్పారు, అయిదువేల సంవత్సరాలు—విన్నారూ? "కలౌ పంచ సహస్రాణి జాయతే వర్ణసంకరః" వేదంలో దీనికి ప్రమాణం వుంది"

"అయితే మీరుకూడా సంకరులలోనే లెక్క ....కాదూ?"

"అయ్యా' మీరు పెద్ద వుద్యోగస్థులు. మీమాట చెల్లుతుంది. ముక్కు మూసుకు కూచునేయుండాకోడు కాని, మీతో నాకు వాదంయేమిటీ? సెల విప్పించండి వెళ్లిపోతాను"

"మీరు నిప్పకుండా వెళ్లవచ్చు; కాని అదిగో మీ ఆవిడగారు వస్తున్నారు. కలిసివెళుదురుగాని వుండండి"

"........................"

"ఏం' యేంజరిగింది?"

"అది, తురకమతంలో కలిసింది"

"శాంతంగా నే?"

"బలవంతాన వాళ్లే కలిపేశారు"

“వదలిపోయింది. మరి పోదాం పద”

“దాన్ని విడిచిపెట్టెయ్యడమే?”

“మరేం చేస్తామూ?”

“అది “నన్ను తీసుకపోవే” అమ్మా” అని మీద బడి యేడ్చిందండీ! చూడలేకపోయానండీ నేను”

“నువ్వేమన్నావూ?”

“ఏమనడానికీ—“వస్తే నన్ను చేర్చుకుంటారా?” అని మళ్ళీ అదే అడిగింది”

“ఇంకేం? అది మాత్రం యెరగదా యేమిటి?.... .. నువ్వేమన్నావన్నాను”

“ఇంట్లోకెలా రానిస్తామూ? ఒక పంచని వుంచి అన్నం పడేస్తూవుంటా” రని చెప్పాను. లోపలికి రానివ్వరని చెప్పాను; కాని యిలా చెప్పడానికి, వోపట్టాన నాకు నోరు రాలేదు. పేగులు తరుక్కుపోయాయి. కడుపు చెరువయిపోయింది”

“అదేమందీ?”

“ఇంట్లోకి రానివ్వనప్పుడూ, పంచని అన్నం పడేసేటప్పుడూ యిక నేను వచ్చేం లాభమూ? బుద్ధిపూర్వకంగా తురకల్లోకి రానప్పుడు నాకీ శిక్ష యేం? కష్టమో సుఖమో యిక నేనిక్కడే వుండిపోతాను. పదేళ్ళ కిందట వొక వ్యాపారావిడ తురకల్లో కలిసిందిట. నిన్న సాయంత్రం వచ్చి ఆవిడ యిలాగే చెప్పింది. మన—మీమతం వైష్ణవమతం అని చెప్పింది. గంపెడు పిల్లలూ ఆవిడా—దోసతోటలా వుంది సంసారం. నేనూ అలాగే వుండిపోతా నిక్కడ. బీబీలంతా వచ్చి నన్ను నెత్తిమీద పెట్టుకుంటున్నారు. నేనే మీరింకా తీసుకువెడతా రనీ, మళ్ళీ కులంలో కష్టమో సుఖమో నలుగురితో పాటుగా వుండవచ్చు ననీ రావాలని యేడుస్తున్నాను. నన్ను మాదిగదానిలా చూస్తే మీమతం నాకెందుకూ? నాకింక తురకమతమే గతి. ఎవళ్ళు వచ్చి కలిసినా తురకల్లో యేమీ భేదం లేదు. అంతా వొక్క కంచాన తిని యెక్కువా తక్కువా యెరక్కుండా వొక్కతాటిమీద వుంటారు. కులం యెలాగా చెడ్డప్పుడిక యిక్కడేనా సుఖపడక నాకిక యేడు పెందుకూ? నిమను కట్టే సాయిబు అన్నకొడుక్కి నన్ను పెళ్ళిచేసుకుంటాడుట. సర్కారులో నెలకి డబ్భయిరూపాయల వుద్యోగం అతనికి. కన్నకూతుర్ని మీరు కనక విడిచిపెట్టుకో గలిగారు గాని తురక లెవరేనా విడిచిపెట్టి వూరుకోగలరా?” అని అడిగిందది.

“చెడ్డకావరానికి ముప్పేమిటి, అలాగే యేడవ మనలేక పోయావా?”

“ప్రాయశ్చిత్తం చేయించి—”

“ఇక వొక్కటే ప్రాయశ్చిత్తం. కంఠం వుత్తరించడం వొక్కటే—”

“సెబాస్! ఎంతమాట అన్నావయ్యా? ఏం బ్రాహ్మణవయ్యా శాస్త్రిల్లూ? కరకుతనం నీలో కూడా తక్కువలేదు; కాని యిలాంటి సందర్భాల్లో తప్ప వుండవలసిన చోట కాదు......అయితే, అమ్మగారూ, అసలేం జరిగిందో చెప్పిందా మీ అమ్మాయి?”

“కాళ్ళు కడుక్కుందామని చెర్లో దిగబోతూ వుంటే—”

“కమ్మవారి యింటికి మజ్జిక్కి దానికీ వెళ్ళినప్పుడు సాయిబుతో—”

“రామరామా! మాఅమ్మ అలాంటిది కాదండీ! సాయిబు పలకరిస్తే దానికి వొళ్ళు మండిపోయిందిట. అసంగతి మాకు తెలవక మేము దాన్నే మజ్జిగకోసం పంపేవాళ్ళం దగ్గిరే కదా అని. అని వెళ్ళనని మూలిగేది; కాని బద్ధకంవల్ల అలాం అంటోం దనుకునేవాళ్ళం”

“సరే, కాళ్ళు కడుక్కుందామని చెర్లో దిగబోతూ వుంటే......?”

“చెర్లో దిగబోతూ వుంటే యిద్దరు తురకలు మీదపడి, నోట గుడ్డలు కుక్కి, మోటార్లో వేసుకుని—యెంతేనా గుంజుకుందిట నాబిడ్డ. కోడిపిల్లని గ్రద్ద తన్నుకుపోయినట్టు—”

“అయితే మీ మేనల్లుడి సంగతి యేమేనా చెప్పిందా? మీ రడిగిరిరా?”

“అడిగానండి. అతగాడు వెరచడానికి చూశాడుట. మీ రన్నది—”

"మూశాడూ? అయితే, యిక వాడి పని పైసలా. క్షణం వుండనివ్వ నిక నాయింటోను. మరి పద. ఇక నంచోకు"

"అయ్యా! మీ ఆమ్మాయి అందానికి భ్రమసి ఆశ పడ్డందుకు మీ మేనల్లుణ్ణి హతిమార్చడానికి చూస్తున్నారే—"

"అయ్యా! మీరు వుద్యోగస్థు లయితే అయారు. మీకు కోపం వస్తే నన్ను కైదులో పెట్టనుకోండి; కాని ఆఖండాలరాలిమాట యిక చెప్పకండి నాకు"

"........సరే వెళ్లు; కాని మరిచిపోకు. మీ బ్రాహ్మణమతంలో సత్యం లేదు. దేవుడు లేదు. దానికి భవిష్యత్తు లేదు. వర్ణాశ్రమవ్యవస్థ అనే పేరితో మనుష్యులను విడతీసి, మీరుషులు, ప్రజలను మోసగించగలిగారే; గాని కాలాన్ని వంచించలేకపోయారు. మీసిద్ధాంతాలే మీకంఠాలకు కాలపాశాలై చుట్టుకుని నలిపేస్తున్నాయి. మీకిక భవిష్యత్తు లేదు......నిన్ను చూస్తే పాపం చుట్టుకుంటుంది, నా యెదట నుంచోకు"

"చిత్తంచాదు........."

"........ఎంత పని జరిగింది? నాకళ్ల యెదట పాపంఘంలోనుంచి వొక రత్నం జారిపోయింది. నావ దవి—నాశక్తి—నావలుకుబడి—అన్నీ వ్యర్థం అయి పోయాయి.........కాని వేదమతం అంటే యిలాంటి దేనా?......కాదుకాదు. వీళ్లకి వేదం బోధపడదు. బోధపరుచుకోవా లని ప్రయత్న మేనా లేదు వీళ్లకి. వేదానికి ఈబ్రాహ్మణులు చేసిన వ్యాఖ్యానాలు విపరీతార్థాలు కాని అమృతసేతాలు కావు.........తురకలు—క్రైస్తవులు—ఇంకా యితర్లు—అదృష్టవంతులు. ఆమతాలలో సత్యం వుంది. దేవు డున్నాడు. ధర్మం వుంది. "యతో ధర్మ స్తతో జయః"........అయితే, హిందూదేశంలో యిప్పుడు జరిగే ప్రయత్నా లన్నీ అజ్ఞానజనితాలు. గడ్డిపోచలకంటే నికృష్టాలు. వాటివల్ల జాతికి మోక్షం లేదు. జాతి యిప్పుడు ఆచార్యుడికోసం యెదురుచూస్తోంది.......హిందూజాతి కింకా పతనం పూర్తి కాలేదు. అది పూర్తి అయేనాకా పునస్సృష్టి ప్రారంభం కాదు.......అది యీతరంలో కాదు. ముందుతరంలో కాదు. ఈకళ్లకి వెలుగులేదు. ఈజీవితానికి ఆనందం లేదు..............కాలం, కాలం. అమూల్యమైన కాలం. బంగారంలాంటి కాలం గడిచిపోతోంది..........ఆచార్యుడు.................. ఆచార్యుడు..........."

'కళాభాయి'

ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారు

(శ్రీ నవ్యసాహిత్యమండలి)

'చెన్నపురి దక్షిణమహారాష్ట్ర ఇరుపదారిలో' అది ఒక గొప్ప 'కూడలి'

బెజవాడ రైల్వే స్టేషన్. రకరకాల ప్రకృతులు—కొత్తకొత్త మనుష్యులు—వింతవింత యాసలు. అవి అందాలు కావు, అవి 'ఫేషన్లు' కావు. భూలోకస్వర్గం—స్వర్గలోకపు నరకం—

పగలు పదిగంటలవేళ—చెన్నపురినుంచి వచ్చేయు 'పాసింజరు' వచ్చే 'టైము' ఇంకా మొదటిగంట కొట్టలేదు.

ఒక జట్కా బండి 'ఓవర్‌బ్రిడ్జి' దగ్గర ఉన్న నిద్రగన్నేరు చెట్టుకింద ఆగింది. టాగోరు బుర్ఖా—మాస్టరు విల్ క్రాపు—ఆదో రకమైన ముఖతోను బండిలోంచి దిగి చెకసిగరెట్టుపాటి ఒకాయన—బండివాడికి ఒక అందంలో పావలి రంగుపద్దరు గడ్డ కట్టిన తోలుపెట్టె కూలివి కట్టతో మని వంతెనమెట్లు ఎక్కాడు.

౨

ప్రయాణీకులు రైలుకోసం నిరీక్షిస్తున్నారు. మానిసిపల్ చెత్త బండెడు పుస్తకాలతో పుస్తకాలబ్బి—'అక్కా' పాటల మనిషి, కాకీఅయ్యరూ ఒక్క తోముకుని రైల్వేయాగతో అరుస్తూ తిరుగుతున్నారు. పనిలిప్పల ఏమ్మా—పడుచువారి ఒయ్యారాలూ, దేశభక్తుల టోపీ, ఇన్స్యూరెన్సు ఏజంట్ల నిరంతర—వాగుడూ స్టేషనంతా నిండి ఉండగా ఆయన వచ్చి నిరీక్షణగృహంవైపు వెళ్ళి అక్కడ ఖాళీ లేకపోగా ఇవతల బెంచిదగ్గర పెట్టె పెట్టించి కూర్చున్నాడు. వేసంకాలం. చాలా ఉక్కగా ఉంది. జేబురుమాలు తీసి తుడుచుకుంటూ పెట్టెంపు శ్రవతో 'అబ్బా, ప్రపంచం అంతా ఎంత వేదనామయంగా ఉందీ' అన్నాడు. తనకు చెమట కట్టినందుకో, పక్కన దిద్దిన టికెటాలాపాలకో,

మూటుకేస్ తెరచి అంగ్ల అందగత్తె గల జపానుఖదురక్రీ తీసి విసరుకుని జేబులోని అద్దం దువ్వెన తీసి క్రాపు దువ్వి సొంతం

ప్రశంసిస్తూ పైకి చూసి నమస్కారం అందుకుంటూ "ఓహో! నంద నందన్ గారా? నమస్కారం" అన్నాడు సవిలాసంగా. నందనందన్ గారు దేశభక్తుల కాంగ్రెసు చిరునవ్వుతో "ఆంధ్రదేశపు హిందీప్రచారం గురించి అలహాబాద్ నాయకులతో కొన్ని సంప్రతింపులకోసం వెడుతున్నానండి. ఆంధ్రు లంతా హిందీ నేర్చుకోడమే కాకుండా తద్వారా కర్మకాండ అంతా హిందీలో జరిగితే మంచిప్రచారం అవుతుం దని మొన్నటి ఆంధ్రసభల్లో నేను ప్రతిపాదించగా అది ఏకగ్రీవంగా—ఏకహస్తంగా నెగ్గిపోయిందండి కొందరు ఆంధ్రసురభిమానులు కాదని గోలించినా. హిందీకంటె దేశమోత్సం ఏముందో చెప్పండి" అన్నాడు ఉపన్యాసోద్రేకం నెమ్మదిగా నిమ్మళించుకుంటూ.

"సందేహమేం—హిందీ దేశమోక్షానికే అంటులోనూ ఆంధ్ర దేశమోక్షానికే వచ్చింది. అయితే నన్ను మాత్రం ఠాకూరుబాబు కవితామృతం తాగయ్యడానికి ముందు బంగాళీ నేర్చుకోనివ్వండి. మాకు దేశం కంటె కళ ముంచు. కళారాధన జరిగిన తరవాత దేశ భారం వహిస్తాం. విశ్వప్రవృత్తి అర్థం కావాలంటే విశ్వమానవ కల్యాణం సిద్ధించా లంటే—విశ్వభారతిగ్రంథాలు చదివితీరాలి, శాంతినికేతనం తొక్కి తీరా లి. కాక తెలుగులో ఏముంది చెత్త."

"అంతే అంతే, తులసీదాసురామాయణం ముందు తెనుగుభారత, భాగవత, రామాయణాలు దిగదుడుపులుగదండీ"

"అయితే—టక్కనభాషితం మాత్రం—మీరూ చదివా రనుకుంటా"

అబ్బే—లేదులెండి. తెనుగేమీ చదవను—సరే—మీరెంతవరకూ?"

"నే నిమధ్య ప్రకటించిన 'ఉషారాణి' చూసి అనకాపల్లె ప్రజలు విముగ్ధులై నాకోక సన్మానసభ ఏర్పరిచారు—ఊరికే తెనిపోని ఆడంబరాలు ఎందు కన్నా వినా్నరు కారు."

"ఎంతమాట? మీవంటి కవిని సన్మానించడం అప్రజల అదృష్టం—కాస్త 'ధా' పుచ్చుకుందాం రారూ"

"ఇప్పుడే కాఫీ అయింది మీరు వెళ్లండి"

నందనందన్ శిష్యబృందంతో టీకొట్టువెంపు నడిచారు.

కళాభాయి సిగరెట్టు వెలిగించి అత్రింగా రెండుదమ్ములు లాగి

ప్రేమభారాన హృదయమ్ము ప్రిదిలినట్టి
పడుచుభావాల కొక మహాభాష్య మేను

'క్లాసికల్ టెంపర్ మెంటు' కొట్టి లాక్కొచ్చాను. అనుకుని ఇంకోదమ్ము లాగి 'షెల్లీ'లా మొహంపెట్టి

గొంతుతీగలు పగిలి ప్రేమప్రకోప
బంధురము లైన ప్రణయభావాల కపి
పుడమి కెత్తిన పురిటినొప్పుల విధాన
వేయి కావ్యమ్ములే ప్రసవించివేతు.

అని మూనిరాగరంజితంగా చదువుతుండగా రైలుకు మొదటి గంట కొట్టారు.

3

ఒక చేతిలో ఫెర్నోస్లాస్కు, తొడిగిన పాలజారీ రెండవ చేతిలో ఐదునెలల పసిబిడ్డనూ ఎత్తుకుని రైలు దాటిపోతుం దేమో అన్న తొందరంతా మొహంమీద ప్రేలాడుతూండగా ఒక పదిహేనేళ్ల అమ్మాయి, ఆమెవెనుక ఒక బట్టలమూటా, నాలుమూటా కేనూ, మూజా, గొడుగూ ఈడ్చుకుంటూ తెస్తూన్న నాతికేండ్ల యువకుడూ వచ్చి ప్లాట్ ఫారానికి దగ్గరగా కూర్చున్నారు. మొహాలు చికాకుగా ఉన్నాయి. పసిబిడ్డ ఎందుకో ఏడుస్తోంది. తల్లి అయిన ఆ అమ్మాయి, బిడ్డను సముదాయించలేక పాలతిత్తి బిడ్డగొంతులో కుక్కి. ఫిర్యాదుతో—

"ఇప్పు డెక్కడికి వెళ్లడం? —"

"గోదారిలోకి"

"అట్లా విసిగిపోయి దిగులుపడితే ఎట్లా చెప్పండి ఏదో ఇంకో దారి చూడాలిగాని"

"ఆదారికంటె ఏమీ కనిపించదు. అరునెల్లు కొన్నిలర్బు అరుగులమీద పడి దొర్లి సంపాదించిన మూడునెల్ల ఉద్యోగం అయిపోయింది. కాఫీహోటల్లో పద్దులు వ్రాస్తాను పదరూపాయలిమ్మంటే ఇదివరకే ఒక B. A. L. T. ఉన్నాడు. పొమ్మన్నారు. ఏంచెయ్య మన్నావు"

"స్టేషన్ లో వచ్చి పడ్డాం—కానీండి చూద్దాం, తునికి రెండు టిక్కట్లు కొనండి"

"అతివారిమీద— ఆధార...పడడం ఆత్మహత్య సీతా!"

"ఏం చేస్తాం? కొన్నాళ్ళు అజ్ఞాతవాసం—రైలు వచ్చేస్తోంది లెండి చప్పున"

ఎట్లాగో సమాధానపడి సుబ్బారావు టిక్కెట్ల కిటికీవెంపు వెళ్లాడు.

సీత పైటచెంగుతో మొహం తుడుచుకుని ఎదట కనిపించే బెజవాడ చిక్కు—చిక్కు ఆయోమార్గంవలె అయోమయంగా ఉన్న తమ భవిష్యత్తు గురించి తన బాలికబుద్ధితో ఆలోచిస్తూ శూన్యంగా ఒకసారి కళాభాయి వైపు చూసి తల దించుకొన్నది. కళాభాయి నిదానించి ఆమెను చూసి తన జపానునోటుబుక్కు తీసి

ప్రేయసీ రోల చూచెద విట్లు నన్ను
పరిభవిల్లిన నాప్రేమబాధ తెలిసి
హిమము దొరలిన మల్లికాకుసుమము రీతి
కలచికొమ్ము, నులచికొమ్ము, విలిచికొమ్ము
నావలపుతో నిన్ను
నాశనము గావించి
ఉరిపోసికొని చత్తునా—ప్రేయసీ
మరి కాగితికటత్తునా?

అని వ్రాస్తున్నాడు.

సుబ్బారావు తొందరగా టిక్కెట్లు తెచ్చి "సీతా! రైలు వచ్చేసింది పిల్లను తీసుకో అన్నాడు" సామాను సర్దుతూ. సీత మెల్లగా

భర్తతో "ఎవరండీ ఆయన ఏదో మునిగిపోయినట్టు నావైపు చూస్తూ రాస్తున్నాడు" అంది.

"వచ్చాం—భావకవి కాబోలేవ్, వీధిలో పడిపోతాం లే, లే" అన్నాడు వికారంగా. రైలు వచ్చేసింది.

గబగబ ప్రయాణీకుల్లో కలిసిపోయి ఆ దంపతు లిద్దరూ ఏదో పెట్టెలో ఎక్కిపోయారు.

కళాభాయి పెట్టెను కూలీ కిచ్చి ఖద్దరు బుగ్గా నలగకుండా, దువ్విన క్రాపు చెదరకుండా 'పోజు' మార్చి 'పోజు' ఇస్తూ రైలు దగ్గరకు వచ్చాడు.

సీత యెక్కిన పెట్టెకోసం ఎంత వెదకినా దొరక్కపోవడం చేత రైలు కూతతో ఇంకో పెట్టెలో ఎక్కక తప్పింది కాదు.

౪

రైలు పొగలు కక్కుకుంటూ పరుగెత్తుతున్నది. 'ముస్తాబాద్'లో ఎక్కిన కుంటిబిచ్చగాడు "పాద్యోటప్పుడూ వెంటరాదు వక పుచ్చిన కక్కైనా" తండ్రీ ఒక్క డబ్బు పారెయ్యవా కాళ్లు లేవు- దిక్కులేని పచ్చిని" అని రెండు చేతులు చాపుకొని కళాభాయి దగ్గరకు వచ్చేసరికి "పోపో శవగుడ్లకంపు—అలా పైకి ఏమువ్వు' అన్నాడు అసహ్యంగా. పక్క ఉద్యోగి 'పర్సు' తీసి ఒక డబ్బు ఇవ్వగా పైకి పోయాడు. కళాభాయి సిగరెట్టు వెలిగించి పక్క ఉద్యోగికి 'ఆఫర్' చేస్తూ

"ఎక్కడినుంచి వస్తున్నారండి"

"వద్దండి—అభ్యాసం లేదు—అనంతపురంనుంచి వస్తున్నాను"

"అక్కడి క్షామం ఎలా ఉందండి?—ఏనాడు మనకు తొల్లిటి ఔన్నత్యం వస్తుందో కాని ప్రస్తుతం ప్రజలు—నిరుద్యోగ సమస్యతో—గర్భదారిద్ర్యంతో తహతహలాడి పోతున్నారు. అటు బీహారు—ఇటు క్వెట్టా—దైవోపహతం అయిపోయాయి గదా; నేనిక్కడ రాష్ట్రీయహరిజనకమిటీ కార్యదర్శిని, నేను నాలుగు వందల రూపాయలు పోగుచేసి పై రెండింటికీ పంపాను. చూచ లేదండీ నాపేరు ఆంధ్రహిందూ, అలో,

ఉద్యోగి పరధ్యానంగా చూస్తూ

"ఆ...ను—మీరు కొత్తకవిత్వం చెబుతారా?"

"ఉషారాణి—'వెంగళిడోంక' అని రెండు కావ్యాలు ప్రకటితములై పేర్లు ప్రశంసింపబడ్డాయి—నా పద్యాలు నేనే చదవాలని చాలామంది మా పెద్దలు అనడం చేత నేనే శ్రమ అనక ప్రతిచోటికి వెళ్లి చదువుతూంటాను. ఇంకా ఖండఖండకావ్యాలు అప్రకటితములు ఉన్నాయి—ఆమె అనే కావ్యం ఒకటి కొత్తగా వ్రాస్తున్నాను."

"అనగా ఖండఖండా అంటే—రాసి చింపెయ్యడ మెందుకండీ"

"అట్టే కాదండి—మా కొత్తపద్యాలని ఖండకావ్యం అంటాం. అట్లా అన మని మా గురువాజ్ఞ"

ఉద్యోగి వీరంతా ఒక మఠంలో బైరాగిశిష్యులే కాబోలు అనుకొని

"అయితే ఆమె అనే పుస్తకంలో ఇతివృత్తం యేమిటండీ!"

"మీరు మా ఖండకావ్యాలు చదవలే దన్నమాట—నేనొకామెను ప్రేమించి మా ప్రణయప్రవృత్తి అంతా ఒక అనుభవముద్రలో వెలువరించిన కావ్యం అది"

"ముద్ర లేమిటి? ఆమెమీద ఇంత కావ్యం వ్రాయడానికి మీకున్న హక్కేమిటి?"

"ఆమె నన్ను ప్రేమించింది—అదే హక్కు"

"మీది పొరపాటేమో అని ఆలోచించారా? మనం ప్రేమ విషయంలో నూటికి నూరుపాళ్ళు గుడ్డిగా ఉన్నాం. ఇట్లా వచ్చిన స్త్రీమీదల్లా కావ్యాలు రాస్తూ ఉంటే కొన్నాళ్లకి మన వాఙ్మయం అంతా వలపుకవిత్వంతో నిండిపోయి మన పెద్దలు కాంక్షించిన విశ్వశ్రేయస్త్వం ఎగిరిపోతుంది కదండీ"

"ఒక అనుభవం కవిని ఊపుతుంది—దానినుండి కావ్యం వస్తుంది. కళకోసమే కళ. నీతి నియమం లేదు దానికి"

"పూర్వకవులు అన్ని ఊహలూ ఊగి ఆగి పాత్రల చాటున తమ అనుభవాలు మనోహరంగా చెప్పేవారు, మీ 'డైరక్టు మెథడు' వల్ల ప్రమాదాలు కూడా ఉన్నాయి. ఎందుకు లెండి లేని పోని విమర్శ—ఇదో యోగ—ఏదీ 'ఆమె'లోది ఒక పద్యం చదవండి."

పిఠాపురం స్టేషను. ఒంటిని గుడ్డపీలికలతో మాత్రమే కప్పుకున్న ఒక బిచ్చగత్తె ఈ పెట్టెలో ఎక్కి పీలికలు సర్దుకుంటూ

"ఏలరా రావణా ఇంత కావరా మేల!
పతివ్రతను చెరబెట్టి బతుకుతా వటరోరి"

ఒక్క తండ్రికి కనికారం గలగదా—ఏదరమపెబువు గరబం కరగదా—ఒక్కరాగిడబ్బు తమ ఉమ్మేసే తాంబోలం పాటి కాదు, మెంగుడు లేదు, బిడ్డ ల్లేరు, ఎందుకొమ్మనండి బాబయ్యా!"

కళాభాయి "ఏంముష్టి వెధవలండీ? చంపేస్తున్నారు. దేశాంతరాల్లో ఎవరినీ ముష్టెత్తుకోనివ్వరు. మనదేశానికే వచ్చింది ఈ విద్దూరం అంతా. పెద్దమనిషితో మాటాడుతూంటే, ఇప్పుడే ఏదహారీ అన్వయచరిత్ర అంతా, అలా వెళ్లి మళ్లీరా చిల్లర లేదు."

ఉద్యోగి చిరునవ్వుతో "ఇంత దరిద్రం ఇంకే దేశంలోనూ లేదు కదండీ? ఇంకా రావలసినంతమంది బిచ్చానికి రావడం లేదు కొంపల్లో అన్నంలేక మగ్గిపోతూ ఉన్నా. ఏ, అమ్మో! ఇంద" అని ఒక డబ్బు ఇచ్చి 'ఆమె'లోది ఒక్క పద్యం చదవరూ! అన్నాడు.

"ఈముష్టిపీనుగుల మధ్య ఏంపద్యాలు ఏంకవిత్వం!"

"ఆదరిద్రనారాయణుల దీనావస్థమీదే చెప్పండి—అందమయిన ఆడంగుల మొహాలు చూస్తేగాని కవిత్వం రాదాండి? ఇంతకీ పద్యం చదివారు కారు"

"ప్రేయసీ — — —

హిమము — — —"

"అయ్యా, మల్లెపువ్వుకీ ప్రేయసికీ ఉపమానోపమేయాలు బొత్తిగా కుదరక—నాబుద్ధికి సుమండి—పద్యం చాలా అయోమయంగా ఉంది"

"అంత 'సైంటిఫిక్కు'గా చూడడాని కిది పురాణం కాదండి"

"అగ దనండి—పోనీ విమర్శ ఎందుకూ తెలిస్తే ఆనందిస్తా లేక పోతే లేదు. మొగలి 'డొంక'లోది ఒక పద్యం చదవండి—"

"అందమయిన గడ్డిపూలు
అరవిరిసి తియ్యదలపు
సుషమ మంచు జముల బోరలి
సుషమసుఖజ్వాలలతో
చురచుర మసె నాయెడంద"

ఉద్యోగి తెల్లబోయి—నిరయిపోయి కొంతసేపటికి తేరుకుని "అయ్యా, నన్ను మన్నించి దీని తాత్పర్యం కాస్త సెలవివ్వాలి" అన్నాడు.

కళాభాయికి ఒళ్లు మండుకుపోయింది. "ఎవడోయ్ ఏడూ ఎక్కడో జనమేజయుండుండాకోడుకు దాపరించావు?" అనుకున్నాడు. తునిస్టేషన్. బండి కవతలనుంచి ఎక్కిన గుడ్డి బిచ్చగాడు "కనుగొంటి వైదేహిని" అని పాడుకుంటూ డబ్బులకు తడుముతున్నాడు. కళాభాయికి రవ్వలుకుపోయి "మాకాడు తెగుడ్డికుంక వైదేహిని ఈదరిద్రగొట్టుదేశంలో; ఈఅర్థతాత్పర్యం గాళ్ల మధ్య కళ ఏమిటి?—కవిత్వం ఏమిటి?" అంటూ పెట్టెలో స్టేషన్లో దిగిపోయాడు. అక్కడ దిగి నీతను మరొక్కసారి చూసి ఇంకో పెట్టెలో ఎక్కుతాడు కాబోలు.

ఆంధ్ర సాహిత్య దర్పణము

"భా షా భి మా ని."

ఇది సంస్కృతమున విశ్వనాథకవి రచించిన సాహిత్యదర్పణమునకు తెలుఁగు. ఇది తెలుఁగు గావించినవారు బ్ర. శ్రీ. కీ. శే. వేదము వేంకటరాయశాస్త్రులుగారు. వీరుపుదూరుద్రావిడ వంశమునఁ బుట్టినను ఆంధ్రమున నభిమానము వహించి యదియే జీవికగాను, ప్రతిష్ఠామూలముగాను గావించికొని యనేక గ్రంథములు రచియించియు, ననేక సంస్కృతగ్రంథములకు తెలుఁగుటీకలు వ్రాసి ప్రకటించియు, ననేకాంధ్రధనవంతుల సాహాయ్యమును బడసియు, నాంధ్ర గ్రంథ ప్రకటనాదులయందలి లాభాలాభములను బొందియు ఎన్నోదక్కా మొక్కీలు తిని రగడదీరిన పండితవీరులు.

వ్యావహారిక గ్రామ్య భాషయందుఁ గలశక్తిని, తీపిని గ్రహించి యానందించుటచేఁ గాఁబోలు నాటకములలోఁ బాత్రౌచితీవ్యాజమున నట్టిభాషలో రచన గావించి తామానందించుటయేకాక శ్రోతలకు, నాటకప్రేక్షకులకు, పాఠకులకుఁ గూడ బ్రహ్మానందము గలిగించిరి. తాత్కాలికులయిన కొందఱుప్రతిపక్షులు వీరియెడఁగల యసూయాదులచే "గ్రామ్యశాస్త్రి" యని యధిక్షేపించుటచేతనో, వారికి సహాయులయియున్న భాషాభిమానుల యుద్దేశము ననుసరించిరో గ్రామ్య భాషానిబంధనము నేర్పఱచుకొని నాటకములందలి పాత్రౌచితినిబట్టి మాత్రము ప్రయోగింపవచ్చునుగాని యితరత్ర పనికిరాదని వాదమును సల్పుటయేకాక "గ్రామ్యవాఙ్మయమునుఁ దలద్రొక్కుట వాగ్దేవతారాధనముగా నెంచి యాముదమున నొక సిపాయిగా లేచెద" నన్నవారు వీరు.

వీరు గ్రాంథిక భాషాభిమానులయ్యును ఏకారణముననోకాని కొన్నిచోట్ల, కృతకభాష ప్రయోగించి గ్రాంథికద్రోహులయినట్లు మ. గి. రామమూర్తిపంతులువారు మొదలగు వ్యావహారిక భాషావాదులు ప్రకటించియేయున్నారు. గ్రామ్యభాషానిరాకరణమునకుఁ బత్రికను నెలకొల్పుటకుఁగూడఁ బూనినారని పత్రికవలనఁ దెలియుచున్నది.

నాటకపాత్రౌచితి ననుసరించి యయినను వ్యావహారికభాష పనికిరాదనువారి వాదమును ఖండించి గ్రామ్యభాషను నిలఁబెట్టినవారు వీరే; గ్రామ్యము పనికిరాదని వాదించినవారు వీరే. మొత్తముమీఁద తోచినట్లు వాదప్రతివాదములును, సృష్టిప్రతిసృష్టులును చేయఁగల సమర్థులు. వీరుజనించినది కౌశికగోత్రమని పత్రికలో జదివినపుడు కౌశికసగోత్రులలో నిట్టివా రుండుట లోకప్రసిద్ధమని సంతోషము గలిగినది.

శాస్త్రులుగారు, అందఱకు సులభముగాఁ దెలియుటకై తెలుగునరచింపఁబూనిన సాహిత్యదర్పణము మూలమున నున్నదియున్నట్లుగా తేలికయైన మాటలలో కూర్చిరి. ఇది వ్యావహారికభాషలో నుండిన నింకను నెందఱకు నుపయోగకరముగా నుండెడిదికదా! ఇట్టిగ్రంథములు, వ్యాఖ్యానములు, వాడుకభాషలో నుండుటయే సంప్రదాయము. శాస్త్రులవారు సాహిత్యదర్పణము తెలుఁగున వ్రాయుట యనఁగా విద్యార్థికిఁ దెలియునట్లు తెనుఁగుమక్కెలలో వ్రాసినారన్నమాట. అది వ్యావహారికభాషలో వ్రాసినచో సులభతరముకాదా!

దీనివలన విద్యార్థిబృందమున కుపకారమేమియని పరిశీలింతము: సంస్కృతమందలి యలంకారశాస్త్రగ్రంథములలో నేమిచెప్పఁబడినదో తెలిసికొనుట. దశరూపకాదిగ్రంథములకంటె నిందు సకలవిషయములు సంగ్రహింపఁబడినవి. ప్రకటితమయినది షష్ఠపరిచ్ఛేదాంతమే. అందు నాటకప్రకరణముగూడఁ గలదు. నాటకరచనలో దేశకాలానుసారముగా ప్రస్తుతప్రేక్షకులహృదయములకు నచ్చునట్లు రచించిననాటకము రక్తికట్టునట్లు శాస్త్రీయముగా వ్రాసిననాటకము రక్తికట్టదనుట అనుభవసిద్ధమే అయినను పూర్వమెట్లున్నదో తెలిసికొనుటవలన చదువరుల కొకవిధముగుసంస్కారము బ్బును. అది యొకపుడు మశోనార్థ్యములేనివారి స్వతంత్రతకుఁ

ప్రతిబంధక మగుటయు సంభవించును. అది యరుదుగా సంభవించును. కావునఁ బూర్వసంప్రదాయపరిజ్ఞానము పరిహరింపరాదు గదా! ఆపరిజ్ఞానము మాతృమున్ గ్రముల ద్రొక్కుటలో నుపకరించి రసవత్తరములగు గ్రంథములరచింపఁజేయుననుటకు సందేహము లేదు.

శాస్త్రులవారి ధర్మమా యని లక్షణము లక్ష్యములు గూడ మూలములోనున్నట్లు పద్యములలో రచింపఁబూనక చిన్నచిన్న మాటలతో రచించుట లోకోపకారకము. కాని వారదిగలకు తెనిగించినవానిలోనివి లక్ష్యములుగా వచ్చినచోట వారిపద్యములే యిచ్చిరి. ఆపద్యములలోఁ గొన్ని మూలము నుల్లంఘించినవియు కలవు. ౧౭౩ పు. చూడుఁడు:

సంస్కృతము: శాకుంతలము —

"కిం శీతలైః క్లమవినోదిభి రార్ద్రవాతాన్
సంచారయామి నలినీదళతాళవృంతైః
అంకే నిధాయ కరభోరు యథాసుఖం తే
సంవాహయామి చరణావుతపద్మతామ్రౌ."

తెలుఁగు—

"క్లమధువినోదిగాఁ జలుదగ్రమ్మిడుతామరపాకుసీనసం
గొమరుగ వీచితెమ్మెరలకోమలసంచలనం బొనర్తునా?
తిమిఁ గరిభోరు కొండె నలతామ్రము నీచరణద్వయంబు బాదిన్
గమిచి ధరించి యల్ల నొడికంబుగ సంవహనం బొనర్తునా."

కొన్నిచోట్ల మాటలు తెలుఁగుమాటలేకాని యథామూలముగాఁ గూర్చుటచే నంధు వాంధ్రజాతీయత తక్కువయగును.

సంస్కృతము—

"కావ్యస్య శబ్దార్థౌ శరీరం; రసాదిశ్చాత్మా; గుణాశ్శౌర్యాదివత్; దోషాః కాణత్వాదివత్; రీతయోఽవయవసంస్థానవిశేషవత్, అలంకారాః కటకకుండలాదివత్." దీనికి తెనిఁగింపు చూడుఁడు:

"కావ్యమునకు శబ్దార్థములు శరీరము. రసాదికము ఆత్మ. గుణములు శౌర్యాదులవలె, దోషములు ఏకాక్షిత్వములోనగువానివలె, రీతులు అవయవసంస్థానవిశేషమువలె, అలంకారములు కంకణకుండలాదులవలె" ఇందున్న 'వలె' అనువాని కన్వయమెట్లో!

ఒకచోట—

"బాలే, నాథ; విముంచ మానిని రుషం; రోషా న్మయా కిం కృతం" ఇది నాయికానాయకుల సంవాదము. దీనికి తెలుఁగు:

"'పిల్లా;' 'నాథుఁడా;' 'కోపము మానుము మానినీ' కోపముచేత నేమిచేసితిని?" మూలమందున్న 'బాలా' అనునదే యుంచినచో 'పిల్లా' అనుదానికంటె సరసముగ నుండెడిది.

ఆంధ్రీకరణము చేయుటలో నొక్కసంగతి గమనింపవలసియున్నది. వేంకటరాయశాస్త్రులవారు నాటకములలో పాత్రోచితభాషాప్రయోగము చేసి గ్రామ్యశాస్త్రియని యప్పటిప్రతిపక్షులనిందలపాలయి తమభాగమును ధ్రువపఱుచుకొనిరి. శాకుంతలాదినాటకములలోను, ఈ సాహిత్యదర్పణోదాహృతభాగములలోను పాత్రోచితభాషగా ప్రాకృతి ముపయోగించినచోట్ల, సంస్కృతభాగమును గ్రాంథికమగుభాషలో రచించినట్లు ప్రాకృతాదులను తత్తత్ప్రత్యవహారానుకూలగ్రామ్యభాషలో, రచింపకుండుటకుఁ గారణము దుర్బోధముగా నున్నది.

ప్రాకృతము:

సజ్జేఇ, సురహిమాసో, ణదావ
అప్పేఇ జుఅఇజణ లక్ఖముహే;
అహిణవ సహాఆరముహే ణవపల్ల
వపత్తలే అణంగస్స సరే.

తెలుఁగు—

"వసంతమాసము —అగ్రములతో యువతిజనములను గురిగా దూయునవియు, క్రొంజివుళ్ళు ఱెక్కలుగాఁ గలవియు నగు తియ్యమామిడిక్రొన్ననలు లోనగుశరములను అనంగునికి ఆయత్తము సేయుటకుమాత్రమేగాక ఇయ్యను ఇచ్చుచున్నాఁడు."

పైప్రాకృత పైకృతములకంటె సుబోధమే నా యనఁదగిన సంస్కృతభాషాచ్ఛాయ అపుస్తకమున నధోభాగమున నీయఁబడినది మాత్రము;

"సజ్జయతి సురభిమాసో నతావ
దర్పయతి యువతి జనలక్ష్యముఖా
అభినవసహకార ముఖాన్ నవపల్ల
వపత్రలా ననంగస్య శరాన్."

అథమపక్షము వేంకటరాయశాస్త్రిగారి మతప్రకారము పైప్రాకృతమునకు వ్యావహారిక భాష నుపయోగించిన నెంతబాగుగా నుండియుండునో?

మొత్తముమీఁద లక్ష్యలక్షణములఁ దెలుఁగు సేయుటలో కఠినపదముల నుపయోగింపక పోవుటయేకాక సంధులబాధలఁ బెట్టక విసంధిగా రచనగావించినవారి శిష్యబృందవాత్సల్యము శ్లాఘ్యము. ఇదివఱకు బయలుదేరిన యలంకార గ్రంథములలో లక్ష్యలక్షణము, ఇంతసులభశైలిలోను, వాడుకభాషకు దగ్గఱగా నుండునట్లును రచించినవారు వీరే యనవచ్చును.

ఇట్టివీరి యఖండపాండిత్యమును గనిపట్టి యాంధ్రవిశ్వవిద్యాలయమువారు వీరికిచ్చిన కళాప్రపూర్ణబిరుదము సార్థకమయినదని చెప్పుట యతిశయోక్తి గాదు. ఆంధ్రాంగ్లద్రావిడాది భాషల పాండితితో, ఆంధ్రాభిమానమున నాంధ్రులకయి రచించిన యీ యలంకారగ్రంథము విద్యార్థులు విద్యాధికులు పఠించి ధన్యులయి రచయితయెడలను, ప్రకాశకులయెడలను తమకృతజ్ఞత ప్రకటింతురుగాక!

రాజా రెండవ రామరాయడు

(క్రీ. శ. ౧౮౫౪ — ౧౮౬౬)

ఈతడు రాజా చినసోమభూపాలునికి పుత్రుడు. సోమభూపతి మరణించునాటి కీతడు బాలుడగుటచే నితని తల్లి యగు రాణీ రామలక్ష్మమ్మ రెండు సంవత్సరము కాలము సంస్థానకార్యములను నిర్వహించెను. పిమ్మట క్రీ. శ. ౧౮౫౪ కి సరియగు ఆనందసంవత్సర చైత్ర బ ౫ నాడు ఇతడు పట్టాభిషిక్తు డయ్యెను.

ఈ రామరాయుని రాజ్యకాల మల్పమైనను ఇందు గొన్ని ముఖ్యకార్యములు జరిగినవి. కారణాంతరములచే హైదరాబాదునుండి నైజాము సేనాని యగు మనూరుద్దౌలా సేనలతో వచ్చి గద్వాలసంస్థానములోని గట్టు దుర్గమును ముట్టడించెను. అంతట రామరాయుని దివానగు అనంతాచార్యులు హైదరాబాదుకు బోయి నైజామునకు గొప్ప బహుమతుల నిచ్చి, గద్వాలకు పాలుకు ౧ లక్షల రూపాయాల పేష్కషు నేర్పరచి, గట్టుదుర్గమును తిరిగీ సంపాదించెను. ఈకాలమున నైజామునకు షోరాపురగద్వాల సంస్థానముల పాలకు లిద్దరును బక్కలో బల్లెములవలె నుండిరి. వీరి నణంచుటకై యతడు బ్రిటిషువారి సహాయము నభ్యర్థింప వారు దానిని నిరాకరించిరి. ఇంతలో నైజాము దత్తమండలములను బ్రిటిషువారి కొసంగుటచే గద్వాలరాజాలు కర్నూలు జిల్లాలోని గ్రామములకై దాము చెల్లింపవలసిన కప్పమును బ్రిటిషువారికి చెల్లింపవలసివచ్చెను. ఈ రెండవ రామరాయుడు క్రీ. శ. ౧౮౬౬ లో మరణించెను.




ఆటు పుత్రులు వారసు లెవరును లేకుండుటచే సింహాసనమునకై పోరాటము జరిగెను. రామరాయుని కిద్దరు భార్యలుండిరి. వారిలో రెండవ దామె యగు రాణీ లక్ష్మమ్మ భర్త మరణకాలమునకు గర్భవతియై యుండెను. మరణశయ్యపై నుండి రామరాయుడు తన భార్య పుత్రుని గనినచో నతడే యుత్తరవారసు కావలెననియు, నామె పుత్రికను ప్రసవించినచో నామెను మేనమామ పుత్రుడగు సీతారామరెడ్డికి పెండ్లిచేసి యతనిని రాజును జేయవలె ననియు శాసించెను. కాని యతడు మరణించిన వెంటనే పెద్దభార్య యగు రాణీ శేషమ్మ స్వార్థపరయై సవతికి గీడుచేయ బ్రయత్నించి, విఫలయై తుదకు దన తమ్ముని బలవంతముగ గద్వాలసింహాసన మెక్కించెను. అంతట రాజభక్తులు తిరుగుబాటుచేసి యా రాజును తరిమివేసిరి. వీరి నాయకు డగు వెంకన్న యను నతడె నిమిదిమాసములు సంస్థానకార్యములను నిర్వహించెను. అనతికాలమునకే యతడు గూడ రాజ్యకాంక్షి యయ్యెను. ఇంతలో రాణీ లక్ష్మమ్మకు స్త్రీ శిశువు జన్మించెను. అందువలన సీతారామరెడ్డి రాజ్యమున కుత్తరవారసు డగునని యెంచి వెంకన్న యతనిని తుదముట్టింప యత్నించెను. రాజభక్తులు మరియొకసారి విజృంభించి యతనిని గూడ బరిమార్చి సీతారామరెడ్డిని మహారాజా సీతారామభూపాల్ బహద్దరను పేర గద్వాల రాజ్యమున కభిషిక్తుని జేసిరి.

మారేమండ రామారావు

౧

ఇప్పటి మాటాయది ! అప్పుడే రెండుసార్లను పైనయింది. ఆ మేజా మీద పెట్టెలలో కన్నులు మూసోచనాలు వేసుకొని, ఒక చేత్తో ఏదో పుస్తకం పట్టుకొని ముందు వెనుకలకు కొంచెం ఊగుతూ చదువుతూ గోడవైపు తిరిగి వారు. వారిచుట్టూరా వారి సూచకమయిన చంద్రమండలం లా తెరిచిపెట్టి ఉంచిన పుస్తకాలు. కొంచెం దూరాన ట్రంకు పెట్టె నా పక్కన పెట్టుకొని నిలబడి నేను. అదే మొదటిసారి వీరభద్రరావుగారి దర్శనం చేయడం.

వారితో ఇదివరకే పరిచితమయింది పెద్దాపురం మా వేలీమిత్రుల ద్వారా. నేను పాఠశాలలో చదువుతున్న కాలంలో తెలుగు జీవచరిత్ర వీరభద్రరావుగారు వ్రాస్తున్నారని, వీరేశలింగంగారి తరువాత వీరభద్రరావుగారు గొప్ప చరిత్రకారులని నామిత్రులు జగపతిశర్మగారి నాతిగారు అంటూవుంటే విన్నాను. అంతవరకు వీరభద్రరావుగారు వ్రాసిన ఆంధ్రులచరిత్ర చదవనేలేదు. చేస్తున్నపని చాలా గొప్పది; అందువల్ల ఆయన చాలాగొప్పవారు. ఆ భావంతో జగపతిశర్మగారి పనిమీదనే మద్రాసు వెళ్ళాను వీరభద్రరావుగారి దగ్గరకు. అదే మొదటి సారి నేను మద్రాసు వెళ్లడం. సెంట్రల్లో దిగగానే రిక్షా ఎక్కి తిరువల్లిక్కేణి ఎల్లమ్మ తంబి వీధిలో దిగాను. వీరభద్రరావుగారి యిల్లదే అని తెలుసుకొని కూలి అడిగినంత ముట్టజెప్పి రిక్షావాని పేచీనుంచి తప్పించుకొని బయటపడి, జరిగిన కలభాను కలతపడ్డ మనస్సుతో వెళ్లి మేడమీద వీరభద్రరావుగారు కూర్చున్న హోజక కొంచెం దూరాన నిలబడ్డాను. అప్పటికి ఆంధ్రులచరిత్ర మొదటి భాగం వెలువడింది.



కత్తెరపడి కరకై సాంద్రరమ్యంగా ఉన్న ఆ మీసం, ఒత్తయిన ఆ కనుబొమ్మల కింద జయం పొందిన వీరుని కళ్లలా మిలమిలా మెరిసే కళ్ళు, మనస్సులోని కంటా చొచ్చుకొనిపోయి ఆ అంతరాళ వీధులుకూడా సూక్ష్మంగా పరీక్షించే మహోపదనైన చూపులు, అదివరకే వారి గొప్పదనాన్నిగురించి విన్నవినికిడి—ఇవి నాకు వారంటే ఒకవిధమయిన గౌరవభావాన్ని, భయాన్నికూడా కలిగించినవి. నాకు సరికొత్తమనిషి పరిచయం లేని పెద్దవారితో. అందులో గొప్పవారితో అంతవరకు మాటాడి యెరుగని నేను—వారితో ఎట్లామాటాడాలో తెలియక దడదడలాడే గుండెతో నిలబడిపోయాను.

నేనొకణ్ణి అక్కడ ఉన్నానన్న యెరుకేలేదు వారికి. రెండవ భాగం ఆంధ్రుల చరిత్రకోసం పూనిన దీక్ష అది. వ్రాత పూర్తికా లేదు కాని వ్రాసినంతవరకు గ్రంథం అచ్చయిపోతున్నది. దానికో సమే గ్రంథపరిశీలన. చేతబట్టి ఏకో పుస్తకం చదువుతున్నారు. ఆ పుస్తకమేమో, తామేమో. తన్మయులయి అంతగాఢ సమాధిలో ఉన్నవారికి చదివే పుస్తకంలో ఏమి విశేషం గోచరించిందో ఉన్నట్టుండి ఒకమారు పకపక నవ్వుకొని, నవ్వు అపుకోలేక విరగబడి నవ్వుతూ ఎడంచేత్తో పొట్ట నిమురుకొంటూ, గోడకు జేర్లబడి కుడి చేతిలో వున్న పుస్తకం కింద పెట్టబోతున్న సమయంలో వారిదృష్టికి గోచరించాను నేను.

ముఖకవళిక అంతా మారిపోయింది. తటాలున లేచారు వీరభద్రరావుగారు. వారు ఎవరు మీరనే ప్రశ్నార్థకపు చూపులు చూచే సమయంలో ఫలానావారు పంపారు, నేను ఫలానా అని చెప్పాను.

జగపతిశర్మగారికీ వీరభద్రరావుగారికీ అదివరకే ఉత్తరప్రత్యుత్తరాలు జరిగివున్నవి. పంపినవారి పేరు గుర్తుకు వచ్చింది. అంతే. అంతటినుంచీ ఎంతో ఆదరంతో మాట్లాడారాయన. నామనస్సు కలత తీరింది; తేలికపడింది. అంతటి చురుకుచూపులాయన, అంతటి పేరుపొందినాయన అంతటి సులభుడని, అంతటి ఆర్ద్రహృదయుడని అనుకోలేదు. ఆదరపూర్వకమయినవారి సంభాషణలో ఏనాడో విడిపోయిన చిరమిత్రుణ్ని కలసికొన్నట్లనిపించింది. అంతటి చనవిచ్చి మాటాడుతున్నందుకు ఆశ్చర్యం వేసింది. మా వీరభద్రరావుగారిది చూపింత నిశిత కర్కశమయినా 'నిండుమనంబు నవ్యనవనీత సమానము' కదా అనుకొన్నాను. వీరభద్రరావుగారితోడి ఆ ప్రథమసమావేశంతో 'ధర్మచక్రప్రవర్తనం' కలిగింది నాలో. వారి సాహచర్యం అబ్బినప్పటి నుంచే నాయథార్థజీవితం ఆరంభమయింది.

అప్పటి కప్పుడే వీరభద్రరావుగారి జీవితం ఒకసాయిలో పడింది. రంగం మారింది. వీరభద్రరావుగారి కార్యోత్సాహశక్తులు మేల్కొని అంతవరకు ఉద్దీపనం పొందింది వీరేశలింగంగారి 'సాంఘిక విప్లవోద్యమం' లో. ప్రచండ ఝంఝామారుతంలా ఆంధ్రదేశాన్ని జవజవ కదలించివేసి కల్లోలపరిచిన మత, సాంఘికోద్యమ 'విప్లవం' లో వివాహకాలాన వీరభద్రపల్లెం పెట్టుకొని నిప్పులగుండం లో కిన వీరభద్రరావుగారి కార్యవీరతకు సవ్యమయిన విహారభూమి కనబడింది. నాతనమ్మకాలు పటాపంచలైనవి. నూతనాభిప్రాయాలు ఒంటబట్టిన జీవితపథానికి ఒకలక్ష్యం చూపినవి. హేతువాదాన్ని, భౌతికశాస్త్రవిజ్ఞానాన్ని ఊతగా తీసుకొని, కొత్తగా దేశాన్ని ఆవరించిన పాశ్చాత్యనాగరికతా వ్యామోహం వల్ల దేశీయమతాచార సభ్యతలన్నీ అపభ్రంశాలుగా కనబడి వాటిని ఖండిస్తూ వచ్చి గొప్ప ప్రబోధం కలిగించి, మతసాంఘిక రంగాలలో దుర్వారవీరవిహారం సలుపుతూవున్న వీరేశలింగంగారు మహాయోధుడై, ప్రవక్తయై వీరభద్రరావుగారి లేతమనస్సు నాకట్టి ఆకర్షించారు. క్రమంగా వీరేశలింగంగారంటే భక్తిప్రపత్తులెక్కువై వీరభద్రరావుగారి దృష్టిలో ఆయన ఓ దేవతై వెలిశాడు.

కాలిమీద కాలు వేసికొని కూర్చుని హాయిగా ఒకరి ప్రేక్ష్యం అక్కర లేకుండా జీవితం గడపుకోవడానికి తగిన స్థితి, వసతీని వీరభద్రరావుగారిది. తండ్రి ప్లీడరు; భూములు పశ్చిమగోదావరిజిల్లా ఎకరానికి పుట్టీ, రెండుపుట్లూ పండే బంగారం లాంటి భూములు, రేలంగి, తణుకు ప్రాంతాలవి. పెళ్లయినది. చిన్నతనంలోనే తండ్రి దివంగతు డైనాడు. చదువు సాగించడం పడిందికాదు. పెత్తనం చేతికి వచ్చింది. తాను స్వతంత్రు డయినాడు. ఎదుట వీరేశలింగం ఆదర్శం. దేశంలోనా అపూర్వమైన సంచలనం. ఉన్నతాలైన ఆశయాలు. పవిత్రాలైన సంకల్పాలు. ఇంకేమి, అవాతావరణమూ, ఆలక్ష్యాలూ వీరభద్రరావుగారి పవిత్రమయిన యువహృదయంలో ఒక ఆవేదన—ఒక దివ్య తృష్ణను పొదిగినవి. వారికి ఉద్యోగ, ధనార్జనా పేక్షలకంటె దేశం కోసం పాటుపడడమే అవశ్యక మనిపించింది. ఆయన దృష్టిలో అంతటి నుంచి ఆశయ, ఆదర్శాలకే విలువ: వెండిబంగారాలకూ, భూమికీ విలువ లేక పోయింది. అటువంటప్పుడు అవి నిలుస్తవా? ఋణప్రదాతల సాలుకాగా మిగిలిన భూమి ఆయన లక్ష్యసిద్ధికోసం రూపాయలుగా మార్పు చెందింది. పుస్తకాలు వ్రాశారు. పత్రికలు పెట్టారు వీరభద్రరావుగారు. ఈ రోజుల్లో ఆయన మనస్సును మరింత పొంగిస్తూ వచ్చింది స్మైల్సు వ్రాసిన 'స్వయం సహాయం' అది చదవగానే వారికి స్వయంతారక జీవితంలో వుండే వీరత్వమూ, మాధుర్యమూ విందుమూర్తితో గోచరించినవి.

వీరభద్రరావుగారు ఏలూరు నుంచి 'దేశోపకారి'ని కొంతకాలం నడిపారని విన్నట్టు జ్ఞాపకం. తరువాత వారికి రాజమహేంద్రవర నివాసమూ, ఆంధ్రకేసరి సంపాదకత్వమూ లభించింది. సంస్కరణోద్యమం సాగించడంలో దీక్షాకంకణం కట్టిన వీరేశలింగంగారు సనాతనవాదులతో జరపిన వాదప్రతివాద యుద్ధాలలో—సనాతనవాదుల దోషా లుద్ఘాటించి చూపడంలో అయితే నేమి, వారి కపట ప్రవర్తనను బయలు పెట్టడంలో అయితే నేమి, వారి ఆచార వ్యవహారాలు అవహేళన చేయడంలో నేమి, సనాతనుల వ్రాతలకు యుక్తి ప్రయుక్తులతో సమాధానా లివ్వడంలో అయితే నేమి—పత్రిక లెన్నివిధాలనో తోడు పడినవి. ఇట్టి వాదాలలో ఆంధ్రకేసరి సంపాదకులు వీరభద్రరావుగారు వీరేశలింగంగారి కుడిభుజమే. ఆరోజులలో 'లోకాతీతాయి' వీరేశలింగంగారి మీద ఈగ వాలడం భయం—వీరభద్రరావుగా రాదమరవని అంగరక్ష. అంతటి పరమవిశ్వాసి వీరభద్రరావుగారు. ఆవీరావేశ దినాలలో వీరభద్రరావుగారి కలం ఆంధ్రకేసరిలో మొనదేరి పడి తిరిగింది. కమ్మెచ్చున తీసిన శైలి రూపొందింది.

మూఢాచారవిశ్వాసాలలోపడి పోయి ఆంధ్రులు పతితులయి పోయినారన్న ఆవేదనలోనే వీరభద్రరావుగారికి ప్రాచీనాంధ్ర ప్రతిభాభాగ్య వైభవాలను గుఱించి తెలుసుకోవాలన్న తృష్ణకలిగింది. అప్పటికే ఆంధ్రకవుల చరిత్ర భాగాలుగా ప్రకటిస్తూవచ్చారు వీరేశలింగంగారు. 'మనదేశం పూర్వచరిత్రకు సంబంధించిన ఇన్నిన్ని సంగతులు తవ్వితోస్తున్నారు — ఎక్కడినుంచో' — ఈజిజ్ఞాస పెచ్చింది వీరభద్రరావుగారికి. ఈవిషయం వీరేశలింగంగారినడిగినా, చిన్నమాపుమాని తేలికగా మాటాడారేకాని రహస్యం మాత్రం చెప్పినవారుకారు వారు. ఆశ్చర్యమేమిటి? ఈసంగతి రహస్యమైనకొద్దీ వీరభద్రరావుగారి మనస్సులో అశాంతి ప్రబలింది; దృష్టి దేశచరిత్రమీదే నిలుస్తూ వచ్చింది వారికి.

వీరభద్రరావుగారి దృష్టిని పునీతం చేసి, దానిని కేవల సంఘసంస్కారం మీదనుంచి మళ్లించి సమగ్రదేశ భావి భాగ్యోదయం మీద నిలిపింది వందేమాతరోద్యమం. అంతకుపూర్వమే వంగదేశ విభజనమూలంగా నిద్రమేల్కొన్న బంగాళీలనవనవోజ్జ్వలశక్తి శతధా సహస్రధా చీలికలై వాలికలై భారతభూమి అంతటా పాక్కలెత్తి విద్యుత్ప్రకంపనంలా దేశాన్నంతనూ కంపింపజేసింది. విపినచంద్రపాలు, లజపతిరాయి, బాలగంగాధరతిలకు మొదలయిన 'మహారథులు' శంఖారావాలకు ఆంధ్రభూమికూడా దద్దరిల్లింది. దేశానికి స్వరాజ్యం లక్ష్యమయింది. వందేమాతరం మంత్రమయింది. దేశం దృక్పథంమారింది. మనజాతి గొప్పది, మన సంస్కృతి గొప్పది. మన జన్మభూమి స్వర్గంకంటెను గొప్పది—ఇవే పలుకులు. కొత్తయుగానికది ఆరంభం. కొత్త ఆశలకది వసంతం. మంగళతూర్యారావాలు మోగినవి. మేల్కొలుపులు వినబడ్డవి. ఆవేశపూరితమయిన యువహృదయం వీరభద్రరావుగారిది. ఈనూతన లక్ష్యాలను స్పందించకుండా ఉండడానికి పొంగడగిన వీరేశలింగంగారి హృదయంవంటి పాశ్చాత్య వ్యామోహాక్రాంత వృద్ధహృదయంకాదు. వెంటనే వీరభద్రరావుగారి హృదయతంత్రులు మోగినవి: జీర్ణకర్ణాట సామ్రాజ్యగానం ఆంధ్రుల శ్రుతిపథాన పడింది. వీరభద్రరావుగారిలో దేశాన్ని కలవరపరిచిన నూతనోద్యమం పండించిన తొలిపంట అది. మాతృసేవాభిరతితో వీరభద్రరావుగారు మాతృపూజా వేదికమీద సమర్పించిన మొదటి ప్రసవం అది.

ఆదర్శం ఒక్కటే వీరేశలింగం, వీరభద్రరావుగార్లిద్దరకున్నూ—అది దేశాభ్యుదయం; గమ్యస్థానమొక్కటే కాని సాధనలో భేదంకలిగింది. దానితో కార్యరంగంలో కూడా మార్పువచ్చింది. మత. సంఘసంస్కారాలు వీరేశలింగంగారి అభిమానోద్యమంకాగా, దేశానికి ఆత్మప్రత్యయం కలిగించడం వీరభద్రరావుగారి నియతవ్రతమయింది. ఒకరు బాహ్యమతాచార విశ్వాసాలు గర్హించి, అవహేళనచేసి జాతికి సంస్కారం కలిగింపబోగా, మరొకరు ప్రాచీనజాతీయవైభవాన్ని చూపించి నిద్రాముద్రితాలైన అంతశ్శక్తులులేపి కొత్తజాతిగాదిద్దబోయినారు. రెండుమహాచైతన్యప్రవాహాలకు విభిన్నదిశ యేర్పడింది. గంగాయమునలు చీలిపోయినవి. దేశంలో రెండు భిన్నసంప్రదాయాలు రూపుకట్టుకొన్నవి.

మనస్సులో పొడమిన అశాంతికి కొత్తలక్ష్యంమూపుకట్టి వీరభద్రరావుగారిని రంగాంతరానికి దింపింది. ఆవేదనపొంగెత్తి తరుగు కురాగా వీరభద్రరావుగారు విన్నపట్టాం చేసుకొన్నారు యువ

సంకల్పబలమే వారికి పూజ్యులయిన లక్ష్మణరావుగారి అలంబాన్ని చేకూర్చింది. ఎట్లయితేనేమి, ఆంధ్రులచరిత్ర ప్రథమభాగం ప్రకటనఅయింది. నేను వారిదర్శనం చేసేటప్పటికి వీరభద్రరావుగారికి మదరాసునివాసమూ చరిత్రరంగంలో స్థాయీ కుదిరినవి. శీఘ్రకాలంలోనే ఆంధ్రులచరిత్ర రెండవభాగం కూడా వచ్చింది

దేశంలో గొప్ప సంచలనం రేగింది. అంతదాకా దేశహితోద్యమాలలో పనిచేస్తున్న దేశహితైకతత్పరుల దీక్షావలంబనచేత తెలుగుజాతి కళ్లు నులుముకొని లేచింది. జాతి కళ్లు తెరుస్తూనే అనేకవిధాలయిన సంస్కారాలు పొందింది. ఆంధ్రోద్యమం ఉదయించింది. ప్రథమాంధ్ర మహాసభసమావేశమయింది. తెలుగువారు సభావేదిక మీద నిలబడి "మనదీ ఒక ప్రాచీనమైనజాతి, మనకూ గర్వింపదగ్గ ఒక ప్రాచీనసభ్యత ఉంది. పతనం పొందినాం. మళ్లీ మన ఉన్నతస్థానం మనం ఆక్రమించాలి" అన్నారు. అప్పటినుంచి జరుగుతూవచ్చిన సభాసమావేశాలలో ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసంలో స్థానికచరిత్ర పరామర్శ ఒకలక్షణమైపోయింది. రాయప్రోలుకవి ప్రశస్తులు ప్రాచీనౌన్నత్యంగానం చేసి అభ్యుదయ పరంపరాభివృద్ధిగా ఆంధ్రులచేత దీక్షాకంకణాలు కట్టించి అక్షతలు చల్లించినారు. జాతి తెలివొందింది. ఇందుకుకారణం ఎవరనికూడా వితర్కం పుట్టింది. ఎవరయితేనేమి, ఆధునికాంధ్రజాతీయతానిర్మాతలలో వీరభద్రరావుగారొకరు. వారి వాక్కే నూతనాంధ్ర జాతీయతానిర్మాణంలో అన్నది అందరంగీకరించినమాట. ఉదయసంధ్యలోని జాతికి వీరభద్రరావుగారొక వ్యాఖ్యానం. అంతేకాదు, వీరభద్రరావే ఒకఉద్యమమూ, ఒకసంస్థాను.

కొన్ని కారణాలవల్ల వీరభద్రరావుగారు చెన్నపురి విడవడం తటస్థించింది. వారికి కొవ్వూరు కాపురమయింది. సాంసారికాలైన చిక్కులవేళాలలో వారికి మంత్రోత్సాహశక్తులే మిగిలినవి. అట్టిస్థితిలో కూడా పత్రికానిర్వహణమనీ, చరిత్రగ్రంథ, ఆఖ్యాయికా ప్రకటనమనీ వీరభద్రరావుగారి ఉత్సాహం ఎన్నోరూపాంతరాలు పొందిందికాని ప్రభుశక్తి అందిరాలేదు. నేలవిడిచిన సామయింది ఆశామయహృదయంతో దేశం ఎంతసేపూ వీరభద్రరావుగారివంక సాభిలాషంగా చూడడమేకాని వారి ఆత్మీయజీవిత విషయాలు పరామర్శించడం మాత్రం దానికి పూచీలేనిపని అయింది. ఎంత స్వార్థపరమైనది దేశం!

జాగరితమయిన ఆంధ్రజాతి వీరభద్రరావుగారికి సమర్పించినది 'ఆంధ్రచరిత్ర చతురానన బిరుదమే; తిమ్మరుసుమంత్రి, అక్కన్న, అలియ రామరాయలు, శ్రీనాథుడు, ఆంధ్రులచరిత్ర మూడవభాగము, కర్ణసామ్రాజ్యము, నాయకురాలి దర్పము—ఇవి వీరభద్రరావుగారి కృతిరత్నాలు. కాని చరిత్రరత్నాకరునినుంచి ఆంధ్రజాతి కండగలసిన రత్నాలింతేనా ?

ఒక్కొక్క సంవత్సరం పైబడినకొద్దీ శరీరానికి పాటవం తగ్గ వృద్ధాప్యం అలముకొంటున్నా వీరభద్రరావుగారి బుద్ధికి తీక్ష్ణత తగ్గలేదు: ఉత్సాహానికి యౌవనశ్రీ జారలేదు: దృష్టి చెదరలేదు: పెట్టుకొన్న లక్ష్యం మారలేదు. పావనమైన గోదావరీతీరాన గోపాద పుణ్యక్షేత్రంలో ఆంధ్రదేశ సమగ్రాభ్యుదయం కోసం వీరభద్రరావుగారింకా తపస్సు చేస్తూనే ఉన్నారు. ఆంధ్రదేశాన్ని చూస్తే వారి కోశ. వారిని చూస్తే ఆంధ్రప్రపంచానికంతకంతకూ ఆశ ఆరామసాంతరావసకు మార్గాంతరం ? మాతృదేశం యొక్క అభ్యుదయం కోసం వీరభద్రరావుగారు విధ్యుక్తంగా సన్న్యాసం తీసికొన్నారు. జాతి అభ్యుదయానికి కారణభూతులయిన త్యాగమూర్తులు చిరారాధ్యులూ, చిరస్మరణీయులూను.

ఆంధ్రచరిత్ర చతురాననులకు సాభక్తిపూర్వక ప్రణామాలు. వారితోడి నాకు గల ఇరవైయేళ్ల సాహచర్యభాగ్యం నన్ని విధంగా తీర్చింది. నేను ధన్యుణ్ణి. ఈవిధంగా వీరభద్రరావుగారి యెడల నాకు గల భక్తి తాత్పర్యాలు తెలుపుకోనేటందుకు నాకవకాశమిచ్చిన ప్రబుద్ధాంధ్ర పత్రికాధిపతులకు నా వందనాలు.

—మల్లంపల్లి సోమశేఖరశర్మ

౨

ఆర్యా !

బ్రహ్మశ్రీ చిలుకూరి వీరభద్రరావు పంతులుగారు, మన తెనుగునాటి చరిత్రకూ, వాఙ్మయముకూ, చేసిన సేవ వివరిస్తూ, వారిపేరుతో, మనము, తెనుగునా, ఇంగ్లీషునా, కమెమొరేషన్ వాల్యూములు ప్రకటించి, నిండుకొలువులో, మనతాహతుకు తగినట్టు పర్సుతోటీ, దుశ్శాలువలతోటీ, అర్హమైన లాంఛనాలతోటీ, ఆ పురాణదంపతులను సత్కరించవలసిఉంది" అని యీ సెప్టెంబరు ప్రబుద్ధాంధ్ర సంచికలో తమరు వ్రాసిన సంగతులు చదువుకొని నేను చాలా సంతోషం పొందినాను.

ఇటువంటి గౌరవము వారికి చాలా కాలం క్రిందటనే జరగవలసిఉండెను. ఇంతకాలమైనప్పటికిన్నీ ఈ సంగతి మరెవరికిన్నీ స్ఫురించకపోవడం చాలా ఆశ్చర్యం. ప్రబుద్ధాంధ్ర పత్రికాధిపతులైన తమకు స్ఫురించడమున్నూ ఉచితంగానే ఉంది.

శ్రీ వీరభద్రరావుపంతులుగారు 'ఆంధ్రకేసరి' పత్రికాసంపాదకులుగా వ్రాసిన వ్యాసములు చదవడం వల్ల నాకు వారిరచనతో పరిచయం ఆరంభం అయింది.

తెనుగునాటి చరిత్రను బోధించే గ్రంథాలులేవని పంతులుగారు చాలా ఖేదపడ్డారు. ఆ విషయమై సత్యదృష్టితో పనిచేయడమే పరమార్థం అనుకొని, వారు త్రికరణశుద్ధిగా పనిచేసి ఆంధ్రులచరిత్ర సంపుటాలు కొన్ని ప్రకటించినారు.

గణితాదులు అభిమానశాస్త్రాలుగా అప్పట్లో విద్యాభ్యాసం చేస్తూఉండిన నాకు వారి గ్రంథాలు చదవడంవల్ల, చరిత్రపఠనమందు కూడా అభిరుచికలిగింది. వారి చరిత్రలలో కొన్ని కొన్ని భాగాలు చదువుతున్నప్పుడు ఉత్సాహంతో నా రక్తం పొంగిపోయేది.

నా లాగే ఇంకా ఎందరెందరు యువకులకు వారి గ్రంథాలు చదవడంవల్ల తెనుగువాటి చరిత్రయందు అభిరుచిన్ని, తెనుగువారికి ప్రత్యేక జాతీయజీవనం అవసరమనే భావమున్నూ కలిగినవో ? పిన్న లేకాదు. పెద్దలకున్నూ ఎందరికి కలిగిందో

౧౯౧౨ సంవత్సరములో వారి దర్శనభాగ్యం నాకు మొదట కలిగినప్పుడు, వారితో ఈ సంగతులు నేను స్వయంగా మనవిచేసుకున్నాను. ఆంధ్రోద్యమానికి బీజములు చల్లినవారు శ్రీ వీరభద్రరావుపంతులుగారే నని నేను నమ్ముతున్నాను. మరి యొడాదికేకాదూ, బాపట్లలో మొదటి ఆంధ్రమహాసభ జరిగింది ?

కాబట్టి మన చరిత్రకారులలో మొదటివారున్నూ, మన జాతీయ జీవనప్రారంభకులున్నూ అయిన శ్రీపంతులుగారిని మనతాహతుకు తగినట్లు గౌరవించడం అనేది తెనుగువారందరికిన్ని ముఖ్యమైన పని. తన ఉద్ధారకులను త్రికరణశుద్ధిగా పూజించుకోలేని జాతికి మోక్షములేదు.

కనుక తమ సంకల్పం జయప్రదంగా నెరవేరి, శ్రీపంతులుగారిని తగినట్లు గౌరవించుకొనే భాగ్యం తెనుగువారికి త్వరలో భగవంతుడు అనుగ్రహింపవలెనని ప్రార్థిస్తున్నాను.

మీ ప్రయత్నముకు ఈ వాక్యత్రం ఏమైనా ఉపచరిస్తుందని తమకు అభిప్రాయము కలిగినట్లయితే తమరు పత్రికలో ప్రకటించండి.

ఎలమంచిలి ౫–౧౦–౩౫ } ఇట్లు విధేయుడు
గొబ్బూరు వెంకటానందరాఘవరావు

3

దేశస్థితి అంతా అంధకారబంధురమై యున్నప్పుడు, ఆంధ్రజాతి అధఃపతనము నొంది దైన్యస్థితి యందుండినప్పుడు, ఆంధ్రులు తమ నిజస్థితి యెట్టిదో తెలిసికోలేని దుస్థితియందు మూలుగుచుండిన కాలమున, ఆంధ్రులకు చరిత్ర అంటూ ఉన్నదని చూపి, పూర్వయుగమందు దేశగర్వము దీప్తించెందగ దేశమరసిన ధీరపురుషుల చరితము తేజరిల్లగ తెలియజేసి ఆంధ్రసీమల ఆ కాంతము వినబడు మేలుకొలుపులు పాడిన కీటిఘనుడు మన చిలుకూరి వీరభద్రరావుపంతులుగారు.

ఆంధ్రజాతికి ఆత్మవికాసము కలిగించిన దేశభక్తులలో ప్రథముడు శ్రీ వీరభద్రరావు పంతులుగారు ! వీరేశలింగంపంతులు, గురుజాడ అప్పారావుగార్లవలె "మనవాళ్లు ఉట్టి వెధవాయిలోయి" అని చెవినులిపి చెప్పక, ఆంధ్రులందరిని మాటిమాటికి పులకితగాత్రులను చేయగలిగిన చరిత్రలో "మనభూమివంటి కమ్మని భూమిలేద"ని గర్వముతో చాటినాడు. "లేదురా మనవంటి ధీకులింకెందు, ఈ భరత భూమిని" అంటూ దివ్యమోహనమైన మధురగీతికి పల్లవియెత్తుకొన్నాడు. ఆంధ్రపుత్రుడనంచు గర్వముతో హుంకరించి పలుకుటకు పురాదిచేసినాడు. ఆట్టి మహానుభావుడు శ్రీ చిలుకూరి వీరభద్రరావుపంతులుగారు.

ఈ ఇరువదవ శతాబ్దము ఆంధ్రులచరిత్ర వ్రాసినవాడు శ్రీ వీరభద్రరావుపంతులు గారికి జాతీయవీరులలో ఉన్నతస్థానము ఇవ్వక తప్పదు. జారిన దేశగౌరవమును చక్కగ దిద్దుటకును, జాతీయాభిమానము తలయెత్తుటకును ముఖ్యకారణమైన ఆంధ్రచరిత్రకారుడు మనకు సర్వథాపూజనీయుడు. ఆట్టి మహనీయుని, దేశాభిమానుని గౌరవించి, సన్మానించి, వారియెడల మనకుగల కృతజ్ఞతను దెలుపుకొనుట మనకు పరమధర్మము. మనధర్మము నెరవేర్చుకొనుటకు ఇపుడు సమయమే తెంచినది. దేశాభిమానపూరితుల మగు మనము శ్రీ వీరభద్రరావుగారిని సముచితరీతిని సంభావించి, వారి గౌరవార్థము ఒక జయంత్యుత్సవము జరిపి, వారికృషిని ప్రశంసించు పండిత బృందముచే, ఆంధ్రదేశచారిత్ర విషయికమైన వ్యాసరాజములను వ్రాయించి సంపాదించి అమూల్యమైన యొక సంపుటమును ఆంగ్లాంధ్రములందు శ్రీ వారికి జరిగిన సన్మానసూచకముగ ప్రకటించి, తన్మూలమున వచ్చుద్రవ్యమును వారికిచ్చి బహూకరించుట ఆంధ్రుల కర్తవ్యము. శ్రీ వీరభద్రరావుగారిని యొక ఆంధ్రవీరుని క్రింద పరిగణించి పూజించుట ఆంధ్రజాతి తనకు దాను వన్నె దెచ్చుకొనుట. కావున ఇందులకు ఆంధ్రులెల్లరును తోడ్పడి ఈ మహోద్యమము ఫలించునట్లు చేయుదురుగాక. శ్రీ వీరభద్రరావుగారిని సన్మానించుటచే ఆంధ్రులు తమ ఆత్మవికాసమును పెంపొందించుకొని పురోభివృద్ధి నొందుచున్నారని యెరుగుదురుగాక.

భావరాజు వేంకటకృష్ణరావు

వ్యాఖ్యానములు

వెన్నెముక విరిగిపోయింది

రాజమహేంద్రవరంలో నెలకొల్పబడివున్న ఆంధ్ర పేపరుమిల్లులు కలకత్తా మార్వాడీల పరం చెయ్యబడ్డాయి.

ఈ వార్త, పత్రికలలో, ఫొటోరూపంలో కూడా ఎక్కింది.

ఇక యివి కదుల్తాయి. పని చేస్తాయి. (ఆంధ్ర ?) కాగితాలతో బజార్లు కప్పెట్టేస్తాయి. లాభాలమీద లాభాలు తీస్తాయి.

ఏమీ—ఎంతమాత్రమూ సందేహం లేదు.

అయితే, యిది యిలా యెందుకు జరిగింది ?

వీటిని నిర్మించి, రెండుమాట్లు నిప్పు రాజేసిన ఆంధ్రులలో, పార్లమెంటరీ సంప్రదాయాలు క్షుణ్ణంగా తెలిసిన జస్టిస్‌పక్షంవారు న్నారు. పరిశ్రమల నుద్ధరించాలో యంటూ గగ్గోలు పెడుతూ తక్షణసంపూర్ణ స్వరాజ్యం సాధించబూనిన కాంగ్రెస్పక్షంవా రున్నారు. వీటివల్ల లాభం వచ్చినా రాకపోయినా, అస లివి పని చేసినా చెయ్యకపోయినా పరిగణించని జమీందార్లూ, భూస్వాములూ వున్నారు. దమ్మిడీల దగ్గరనుంచీ డోకడాలు కట్టే సాహుకార్లున్నారు. మట్టిపిసికి బంగారం పైకి తీసే రైతు లున్నారు.

వీ రంతా యిప్పు డేమయిపోయారూ ?

మళ్లీ పని ప్రారంభించా లంటే కావలసిన పెట్టుబడి తెనుగు దేశంలో సమకూడదూ ?

అడగనక్కరలేదు. వీటి పూర్వోత్తరం యేమాత్రం తరక్కించినా ముక్కలు బద్దలైపోతాయి.

తెనుగువాడి మానేజిమెంటుమీద, తెనుగువాడికి, అనుమానం—విముఖత—చివరికి ద్వేషం కూడా పెరిగిపోయాయి.

ఇద్దరు తెనుగువాళ్ళకి మాటలు కలవవు. దారి కుదరదు. పని సాగాయించరు.

తెనుగువాడికి, తన అవసరం వుండి వచ్చిన—తన కింద, లేక, తనతో కలిసిపనిచెయ్యవలసిన తెనుగువాడు వోట్టి అప్రయోజకుడు. మరోచోట చెల్లని నాణెం. తాను నాలుగు ఎంగిలిమెతుకులు విదల్చకపోతే మాడిపోయే పక్షి.

వాడే ఆంధ్రేతరు డయితే తన తలమీద యెగిరిపోయేవాడు.

తెనుగువాడి ప్రవృత్తి యిలా తయా రయింది.

తెనుగువాడు తెనుగువాడి పరిశ్రమను వాడడు. ముట్టడు. చూడడు. అసలు తెనుగువాడు పరిశ్రమలు చేపట్టనే చేపట్టడు.

ఇంతెందుకూ ? చూస్తూ వుండండి. మన ఆంధ్రులే, రాజమండ్రీలోనే, (కాని) మార్వాడీలు తయారుచేసిన కాగితాలు పట్టుకుని "స్వదేశీ" "స్వదేశీ" అంటూ వీరాంగం తొక్కుతారో లేదో ?

ఒకప్పుడు—అనేకశతాబ్దాల కాలం—సీమలకు సీమలు, పరగణాలకు పరగణాలు, దేశాలకు దేశాలు ఆక్రమించి, మహాసామ్రాజ్యాలు నిర్మించి, దేవేంద్ర వైభవం అనుభవించి, అనేకులకు, ఆదర్శకత్వం వహించిన జాతి మనది.

కాని యిప్పుడు మన వెన్నెముక విరిగిపోయి వుంది.

మన మిప్పుడు సొంతంగా అడుగువెయ్యలేము. ఊంచోలేము. చివరికి కూచోనూలేము.

అయితే: వెనకాల వుండి యెవ రేనా వోటాగ్గి కూచోపెడితే మాత్రం చిలకపలుకులు—ధిక్ !

పాలీడి వుచ్చుల్లో వడ్డాను

"ఈ నడుమ కొన్ని ప్రాంతముల హిందీవ్యాప్తి మాతృభాషకు ఉపద్రవకర మను అనుమానములు బయలుదేరినవి. సూక్ష్మముగా నాలోచించిన ఏ యుద్దేశము తప్పని తప్పక తోచును"

హిందీప్రచారవారం జరపవలసిం దని దేశీయులను హెచ్చరిస్తూ సర్. మోచర్ల రామచంద్రరావు పంతులుగా రిలా అన్నారు.

సర్. రామచంద్రరావుపంతులుగారు ఈ విషయంలో యింత నిక్కచ్చిగా మాట్లాడడానికి సాహసించడం చాలా వింతగా వుంది.

పంతులుగారికి తమిళకన్నడమళయాళభాషలతో ఎలాంటి సంబంధం వుందో మాకు తెలవదు; కాని తెనుగుభాషావాఙ్మయాలతో మాత్రం వారి కేమీ సంబంధం లేదు.

ఏది యేమయినా వారు తెనుగువారు. తెనుగుదేశంలోనే వున్నారు. తెనుగువారితో కలుసుకుంటూనే వుంటారు. కనక ఏదో విధంగా తెనుగుమాట్లాడక తప్పదు. అంతే.

కాని తెనుగంటే వారికి లక్ష్యం లేదు.

తెనుగులో నేనా రాయడమూ, చదవడమూ చేతగాని రైతుల కోసం జరిగే సభలలో గూడా పంతులుగారు ఇంగ్లీషులోనే మాట్లాడుతూవచ్చారు. ఇప్పటికీ మాట్లాడుతున్నారు.

తెనుగుపండితుడు—తెనుగుభాషాప్రచారకుడు—తెనుగుకవి—తెనుగుగ్రంథకర్త—తెనుగువ్యాకర్త—తెనుగు పత్రికాసంపాదకుడు—తెనుగుపత్రికావిలేఖకుడు—తెనుగువక్త—వీరి కెవరికీ పంతులుగారి సన్నిధిలో స్థానం లేదు. వారి రాజద్వారంలో ప్రవేశమున్నా లేదు.

సర్. రామచంద్రరావుపంతులుగారి ప్రతిభ, శ్రద్ధ, సంపత్తి, పలుకుబడి—వీటిలో వొక్కదానివల్ల నేనా, తెలుగుభాషకూ తెనుగు వాఙ్మయానికీ లేశమేనా పుష్టి కలగలేదు.

వినడానికి, మాట్లాడడానికి, రాయడానికి, స్మరించడానికి, భావించడానికి—సమస్తానికీ వారి కింగ్లీషే ప్రధానం. అదే ఆధారం.

తెనుగుభాషా, తెనుగువాఙ్మయమూ ఇప్పు డేస్థితిలో వున్నాయో, అసలు, వాటి వోదా యెలాంటిదో, ఇప్పటి స్థితికి కారణం యేమిటో, వాటి భవిష్యత్తు ఎలా వుండాలో, ఎలా వుంటుందో, వాటి

కి తామేమి దిగబడివున్నారో—ఈ ఆలోచనకే పంతులుగారికి ఎంతమాత్రమూ లేవు.

ఇలాగ సకలవిధాలా తెనుగుభాషావాఙ్మయాలకు దూరంగానే వున్న పంతులుగారికి ఇంగ్లీషుమీద లాగే నేటికాలానికి హిందీ మీద కూడా యింత వ్యామోహం కలగడంలో ఆశ్చర్యకరమైన దేమీ లేదు.

అయితే: తతిమ్మా విషయాలను వేటినీ స్మరించకుండా వారు హిందీప్రచారాన్ని గురించే శ్రద్ధపూనివుండవలసింది.

కాని వారింకా ముందుకి వచ్చారు.

హిందీవ్యాప్తి తెనుగుభాషావాఙ్మయాలకు ఉపద్రవకరంగా వుందో లేదో వారికేం తెలుసునూ?

అసలు, ఈ హిందీప్రచారవారం జరుపుతూ వున్న దక్షిణభారత హిందీప్రచారసభ, మద్రాసురాష్ట్రంలో, ఎంత దుతితంగా ప్రళయ తాండవం చేస్తోందో, దాని ముఖ్యసంకల్పం యేమిటో, దాని కార్యక్రమం యెలాంటి రంగులు ప్రదర్శిస్తోందో, హిందూస్థానీలు దాని కెంత నేర్పుతో గోరూపం యిస్తున్నారో పంతులుగారేం యెరుగుదురూ?

పోనీ. యీ దక్షిణభారతహిందీప్రచారసభతో వారి కెన్నేళ్లనుంచి సంబంధం వుందీ?

కాంగ్రెస్సు యొక్క కార్యక్రమాని కంతటికీ ఆమడలదూరంలోనే వుండే పంతులుగారికి హిందీలేకపోతే దేశానికి ముక్తి లేదనే సిద్ధాంతం ఎలాగ అంగీకారం అయిందీ?

ఇంతకీ: పంతులుగారు హిందీ మాట్లాడగలరా?

...ప్పణ్ణుంచేనా అఖిలభారతవిషయా లన్నీ పంతులుగారు హిందీలోనే నిర్వహిస్తారా?

పంతులుగారిప్పుడేనా కొంచెం నిదానిస్తారని నమ్ముతున్నాము. ...ము సంతకంతో వెలువడ్డ దక్షిణభారత హిందీప్రచారసభవారి హిందీప్రచారవార కార్యక్రమం దక్షిణదేశభాషలమీద ఎంత తీవ్ర ...న సవాలో పంతులుగారు కొంచెం పరిశీలించి తెలుసుకోగోరున్నాము.

పంతులుగారిమీద, ఇంతవరకూ, తమ మాతృభాషను ఉదాసీనం చూసిన దోషం మాత్రమే వుంది. ఇప్పుడు, దానికి, దానిమీద ...గాయివిసిరిన దోషంకూడా జత అవుతోంది.

...ను చెప్పవలసిం దింతే.

...న్మానం సక్రమం కాదు

..., తిక్కన్న చిత్రమును వ్రాసి, కన్నుల పండువుగ ...సి, తిక్కన యిట్టివా డయియుండనోపు ననుకొను భాగ్య ...గజేసి, ఆంధ్రలోకమున కమూల్యమైన సేవ యొనర్చి, ...ధన్యుడైన శిల్పసార్వభౌము జి. వెంకటాచారిగారికి, సన్మా...నరుపురమున అక్టోబరు నెలలో జరుగ నున్నది"

ఈ ప్రకటనను బట్టి చూసినా, దీనిని నిర్వహించబూనిన రావు బహద్దరు కెడించి హనుమంతరావుపంతులుగారు పెద్ద అయిన ప్రముఖుల ఘనతను బట్టి చూసినా, వేంకటాచారిగారు, గొప్ప చిత్రకారు లనీ, వారు రాసిన తిక్కన్న చిత్తరువు అతిలోకరమణీయమూ, తిక్కన్నను మన యెదట నుంచో బెట్టజాలేదీ అనీ తోస్తోంది.

మా పాఠకు లీచిత్తరువు చరిత్ర మరిచిపోయి వుండరు. ఆంధ్ర విశ్వవిద్యాలయంవారి తిక్కన్న చిత్తరువు పోటీకి వెళ్ళినవాటిలో యిది వొకటి. ఏవో సవరణలు చెయ్యవలసిం దని పరీక్షకులు సూచించగా ఆత్మగౌరవం నిలుపుకోదలచి అలా చెయ్యక స్వకపోల కల్పనాన్నే నిలబెట్టుకున్నవారు ఆచారిగారు. అప్పట్లో అడివి బాపిరాజుగారి చిత్తరువువిషయంలో కూడా ఆ పరీక్షకులు అలాగే ప్రవర్తించారు. అయితే, బాపిరాజుగారు, ఆత్మగౌరవానికి భంగం లేకుండా, విశాఖపట్నం వెళ్లి తమ చిత్తరువును బోధపరిచివచ్చారు. తరవాత, వచ్చినవాటిలో బాపిరాజుగారి చిత్తరువు అత్యుత్తమంగా వుందని విశ్వవిద్యాలయంవారు, వారికి బహుమతీ యిచ్చారు.

అయినా, వేంకటాచారిగారు, శిల్పసార్వభౌమబిరుదికి అన్నివిధాలా తగినవారే కావచ్చు. వారి తిక్కన్న చిత్తరువు కూడా అద్వితీయమే అయివుండవచ్చు. పోటీలో బహుమతీ అన్నప్పుడు, చివరికి, లాటరీపద్ధతిలో నేనా వొక్కదానికే వస్తుంది కనక, విశ్వవిద్యాలయంవారి బహుమతీ బాపిరాజుగారికి ముట్టినంత మాత్రాన వారి చిత్తరువు కిది తీసిపోతుం దని చెప్పడాని క్కూడా వీలు లేకపోవచ్చు; కాని, దేన్ని పురస్కరించుకుని ఈ సన్మానం వుద్దేశించబడ్డదో ఆ చిత్తరువును ఎవరికీ కనపరచకుండా—అంటే చూడా అని—ఈ సన్మానవార్త విన్నతరవాత నేనా—వినడంవల్ల నేనా చూడా అని వున్నవారి కంసుబాటులో వుంచకుండా ఇంత అడావిడి చెయ్యడానికి బలమైన కారణా లేమి వున్నాయో స్ఫురించడం లేదు.

పోనీ, యీ మాత్రం భాగ్యాని కీచిత్తరువే చూడా అన్న పట్టుబందీ యేమి టనుకుందా మంటే, దీనికి పూర్వం కూడా యీశిల్పసార్వభౌముని చిత్తరువులు మరేవీ దేశంలో పాకివుండలేదు. పైపెచ్చు, ఈశిల్పసార్వభౌముని పేరేనా నలుగురికీ వలిగిం దేనా కాదు.

అయితే: బందరుపౌరులు కళావిదులూ, గుణగ్రహణచతురులూ కారని యెవరూ అనరు, అనాలేరు; సన్మానోపసంఘంవారి ప్రకటననుబట్టి చూస్తే యీ సన్మానం జాతిపరంగా వుంది. ఇదే నిజమయితే, యీ శిల్పసార్వభౌముని చాతుర్యం జాతి అంతా గుర్తించడం అవసరం కాదూ! ఈ సన్మానానికి దేశం నలుమూలలా వున్న జాతీయప్రముఖుల అంగీకారం తప్పకుండా వుండాలి కాదూ!

"ఈ చిత్తరువును మద్రాసునకు పంపి, బ్లాకు తీయించి, తిక్కనను సర్వజనసులభుని చేయ వాశించుచున్నా"మని జి. కే. ఎస్. ప్రసాదరావు (బందరు) గారూ, కంచర్ల. గోవిందరాజులు (విశాఖపట్నం) గారూ (?) ప్రకటిస్తున్నారు.

సంతోషము. ఇక ముందైనా యీ పని చెయ్యబూనడంలో ఔచిత్యం హెచ్చుగానే వుంది.

కాని యీ చిత్తరువు, ఇవాళ తయారయింది కాదు. దీన్ని బ్లాకు చేయించి, అచ్చువేయించి, దేశీయులకందరికీ అందుబాటులో వుంచి, తృప్తి అనిపించుకోడానికి, సన్మానం జరిగే యీ అక్టోబరు నెలకి కానా. విశ్వవిద్యాలయంవారి దగ్గిరనుంచి మళ్లీ చేతికి వచ్చిన రోజుకి—లేక, బందరు వారలకు ఈ సంకల్పం కలిగిన క్షణానికి ముందూ—ఈ మధ్యకాలంలో సంవత్సరాల—అథవా ఎన్నో మాసాల అవకాశం వుందిగదా. ఈ పని ఆ వ్యవధిలోనే చేయిస్తే యెంత సొగసుగా వుండును?

ఇంతకీ: చెప్పవచ్చిందేమిటంటే? ఒక శిల్పికి, కవికి, గాయకుడికి, విద్వాంసుడికి, వీరుడికి, త్యాగికి—ఇలాంటి కారణజన్ములకు సన్మానం చెయ్యబోతూ వుంటే అడ్డుపెట్టడానికి—వద్దని అయినా అనడానికి యెవరూ ముందుకి రాలేరు; కాని, యిప్పుడు, బందరువారలు, చాలా తొందరపడుతున్నారు. నిజం చెప్పవలసివస్తే యీ సన్మానం సక్రమం కాదు. వెంకటాచారిగారిని శిల్పపార్శ్వభావబిరుదతో వ్యవహరిస్తూ యిది యిలా నిర్వహించడంలో ఔచితి లేదు.

వీరభద్రరావు పంతులుగారికి సన్మానం

ఈవిషయం మనవారి ఆలోచన కెక్కింది. ఈవిషయంలో తమ సమ్మతిని తెలుపుతూ, దేశీయులను ప్రోత్సహిస్తూ ముగ్గురు పండితులు రాసిన లేఖలు ఈసంచికలోనే వున్నాయి.

డాక్టరు నేలటూరి వేంకటరమణయ్యపంతులుగారు, ఈసందర్భంలో వొక బలమైన కమిటీ యేర్పరచదలచి తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు.

అసలు విషయం, శ్రీవీరభద్రరావుపంతులుగారి పేరితో ఇంగ్లీషులో వొకటీ, తెనుగులో వొకటీ కమెమొరేషను వాల్యూములు ప్రకటించడం. వీరభద్రరావుపంతులను నూతనవస్త్రాలతోటీ, దుశ్శాలువులతోటీ, ముఖ్యంగా బరువైన పర్సుతోటీ మహాసభలో సత్కరించడం.

ఇంగ్లీషు సంపుటంలో, చారిత్రక పరిశోధనలోనూ, చరిత్ర రచనలోనూ నిపుణులూ, దక్షులూ అయిన ఖండాంతర పండితులచేతనూ, ఆంధ్రేతర భారతీయపండితుల చేతనూ, ఆంధ్రపండితులచేతనూ రాయబడ్డ వ్యాసాలు సమకూర్చడానికీ, తెనుగుసంపుటంలో కేవలమూ తెనుగువారు రాసిన వ్యాసాలు సమకూర్చడానికీ వుద్దేశాలు కలిగాయి.

తెనుగువారు చెయ్యవలసిన సత్కార్యాలలో యిది మొదటిది. ఆలస్యం చెయ్యడానికి వల్లకానిది కూడానూ.

ప్రతి ఆంధ్రుడికీ ఇందులో విధాయకర్తవ్యం వుంది. అధికారం వుంది. బాధ్యత వుంది.

ఈవిషయంలో శ్రద్ధచెయ్యకపోతే—తగినంత తోడ్పాటు చూపించకపోతే—ఈసంకల్పాలు నెరవేరడానికి అవసర మయ్యే డబ్బు సమకూర్చడంలో స్వహస్తపరహస్తాలతో పని చెయ్యకపోతే నామోషీ కూడా తీవ్రంగానే వుంది.

తెనుగుపెద్దలు, ఈవిషయంలో తమ సమ్మతి తెలపడానికీ, దేశీయులను ప్రోత్సాహపరచడానికీ, విరాళాలు ప్రకటించడానికీ, ప్రబుద్ధాంధ్రలో తగినంత స్థలం ప్రత్యేకిస్తున్నాము. నవంబరునెల సంచికలోనే విరాళాల జాబితా ప్రకటన ప్రారంభిస్తాము. మొదటిపద్దు ఏవుదారుల పేరితో ఎంత పెద్దదిగా వుంటుందోఅని దేశం యెదురు చూస్తోంది.

తప్పు తెలిసిన వ్యక్తి

“.........ఇది కర్ణాటకము, ఇది యాంధ్ర మని యితరప్రాంతములమీద దాడివెడలుట భాషాభిమానము గానేరదు. తన సంస్కృతిం బలె నితర సంస్కృతులను గౌరవించుట కార్యము గాని యితర సంస్కృతులను రూపుమాపి తన సంస్కృతిని నెలకొల్పఁ బ్రయత్నించుట పిచ్చితనము. సీమను విశాలము గావించుట యందు భాషాభిమానము లేదు. పొరల నతిక్రమించుటయందు భాషాభిమానము లేదు. ఇతరభాషల రూపుమాపుటయందు భాషాభిమానము లేదు. ఆంధ్రకర్ణాటకు లీపిచ్చితనమునకు లోఁబడక పూర్వకాలమువలెఁ బరస్పరమైత్రిని మెలంగి, యుభయభాషాభివృద్ధికి, నుభయప్రాంతాభ్యుదయమునకుఁ దోడ్పడుదురు గాక. ఆంధ్రసాహిత్యపరిషత్తును, కర్ణాటకసాహిత్య పరిషత్తును నేకీభవించి కృషిఁజేసిన నాంధ్రకర్ణాటకులందుండు పరస్పరవైమనస్య మంతరించి సౌహార్ద మేర్పడు నని నాదృఢవిశ్వాసము. నాయీదీనసందేశమును నేనిదివరకు నాకన్నడసోదరుల కిచ్చియుంటిని. ఇపుడు నాయాంధ్రసహోదరులకు మనవిఁ జేయుట కవకాశము గల్పించినందుకు నేనీపరిషత్తు వారికి నా...వందనము అర్పించుచున్నాను”

అమలాపురం అడిషనల్ డిస్ట్రిక్టుమున్సిఫ్ టి. హెచ్. ఎం. సదాశివయ్య ఎం. ఏ. బి. ఎల్ గారు ఇటీవల అమలాపురంలో జరిగిన ఆంధ్రసాహిత్య పరిషద్వార్షికోత్సవంలో ఆంధ్రకర్ణాటక వాఙ్మయ పరస్పరసంబంధాన్ని గురించి మాట్లాడుతూ యిలా ముగించారు.

చాలా సంతోషం.

అయితే: ఇప్పుడు, కర్నాటకులు, మైసూరురాజ్యంలోనూ, బళ్లారిప్రాంతంలోనూ ఇతర—ముఖ్యంగా ఆంధ్రభాషయెడల కనపరుస్తూ వున్న చిత్తవృత్తిని మనస్సులో వుంచుకునే సదాశివయ్యగారిలా చెప్పారని మేము భావించవచ్చునా?

మా తెనుగువా రితరభాషలను వేటినీ పీడించడంలేదు. పైగా యింగ్లీషువ్యామోహంతో కొందరూ, నడమంత్రపు హిందీమౌగ్ధ్యంతో అనేకులూ తెనుగువారు తమ భాషనే అణగదొక్కుకుంటున్నారు. జిల్లాలకు జిల్లా లితరులు మా సీమ నాక్రమించుకుంటూ వున్నా మా తెనుగువారు మాట్లాడడం లేదు.

పైగా, కర్ణాటకులే మా తెనుగుమీద తీవ్రంగా దండెత్తుతున్నారు. నిజంగా, మా తెనుగువారు, దెబ్బకుదెబ్బగా సరి అయిన కార్యక్రమం అవలంబించివుంటే ఆంధ్రులకూ, కర్ణాటకులకూ కొన్ని యుగాలదాకా సామరస్యం అనేది వుండదు.

కర్ణాటసాహిత్యపరిషత్తేం చేస్తోందో మేము ఎరుగము. కాని, ఆంధ్రసాహిత్యపరిషత్తును గురించి సదాశివయ్యగారిలా ఆశపెట్టుకోడం బాగా లేదు.

సదాశివయ్యగారు కన్నడుల దండయాత్రను నిలుపగలిగి కన్నడభాషకు గౌరవప్రతిష్ఠలు నిలిపినవారవుతారు.

నదృష్టి వున్నవారి కందరికీ కనపడే విషయం యిది.

భూకంపం వచ్చింది. బీహారు అంతా నాశాభీభత్సమూ అయి యింది.

అలాగే, దక్షిణదేశంలో హిందీప్రచారవారం వచ్చింది. దేశ షలమీద యిసుకపూడికలు పడ్డాయి.

* * * * *

కాంగ్రెస్సుకి దూరంగా వుండే—దానిమీద శాపాలు కూడా ంచే సర్. శివస్వామయ్యరుగారూ, సర్. మోచర్ల రామచం రావుపంతులుగారూ కూడా హిందీవెల్లులో వురికారు. దక్షిణ ందీప్రచారకసభవారి వుపదేశంతో యిన్నాళ్ళకి వీరికి జ్ఞానస్నానం అయింది. సంతోషం.

కాంగ్రెస్సుయొక్క ప్రస్తుతకార్యక్రమంవల్ల దేశానికి నష్టమే; లాభం లేదని యిప్పటికే వీరికి నిశ్చయమే. అయితే నేటికి తమ ంవల్లకూడా లాభం లేదని వీరికి తెలిసివచ్చి నట్టుంది. ఇప్పుడు తుగా వీరికి హిందీపసక దొరికింది. దీనితో యిక వీరు స్వ ం సాధిస్తారు. దేశానికి మోక్షం కలిగిస్తారు.

* * * * *

నకి తెనుగుపత్రిక లక్కరలేదని, హిందీపత్రికలే కావాలని యించి చెప్పిన మహానుభావులు డాక్టరు పట్టాభి సీతారామ గారు. ఈహిందీప్రచారవారంలో వీరికి కలిగిన వుత్సాహం చంద్రోదయం అయినప్పుడు సముద్రానికి కేనా కలగదు.

త్తరదేశభాష లన్నీను ప్రాకృతజన్యము లగుటచే హిందీ ప్రత్యేకముగా అధ్యయనించవలసిన యవసరము వారి కంతగా న్నారు శివస్వామయ్యరుగారు; కాని వుత్తరదేశీయు లధికంగా వున్న బొంబాయి (మొన్నటి) కాంగ్రెస్సులోనే, డాక్టరుగారికి, హిందీలో ప్రారంభమైన తమ వాక్ప్రవాహాన్ని యింగ్లీషులోకి మళ్ళించి దిద్దుకోవలసివచ్చింది. ఈ అవస్థ వారి కక్కడితో పూర్తి కాలేదు. సెప్టెంబరు ౩౦ వ తేదీని మద్రాసుకాంగ్రెస్సు భవనంలో మాట్లాడుతూ డాక్టరుగారు, "దక్షిణదేశంలో హిందీవైభవం వర్ణనాతీతంగా వుంది" అని మురిసిపోయారు; కాని ఆసభలో కూడా వారికి హిందీలో మాట్లాడ్డం ముచ్చట తీర్చుకోడానికి వీలు లేకపోయింది. ఆ మహాసభ అంతటిలోనూ హిందీ తెలిసినవారు ముగ్గురే వున్నారు. వారేనా హిందూస్థానీ అయివుంటారు. ఇందులోనూ విశేషం యేమి టంటే? హిందీలో మాట్లాడ్డానికి వీలు లేదని స్పష్టంగా తేలిన తరవాతే, డాక్టరుగారు, "దక్షిణదేశంలో హిందీవైభవం వర్ణనాతీతంగా వుం"దని చాలా చలాకీగా అన్నారు.

"హిందీ జాతీయభాష కావా లని మొదట చెప్పింది గాంధిగారు కారు. తమిళనాయకు డైన వి. కృష్ణస్వామి అయ్యరుగారే మొట్టమొదట దీనికి విత్తనం వేసినవారు. పరాయివా డైన గాంధిగారు చెప్పినమాట కాదిది. కాబట్టి మీ రంతా తప్పకుండా హిందీ నేర్చుకోవాలి" అన్నారు డాక్టరుగారు. ఇంత రిసెర్చి చేసి తమ ప్రాచీనచారిత్రికాంశాలు తెలిపినందుకు తమిళులు డాక్టరుగారికి చాలా కృతజ్ఞత చూపవలసివుంది; అయితే హిందీ నేర్చుకోమని తమిళులకు కృష్ణస్వామి అయ్యరుగారు చెప్పారేమో కాని తమ తెనుగుజాతికి ఉపదేశించినవారు మాత్రం "పరాయివాడైన" గాంధీగారే. దీన్ని బట్టి ఆంధ్రులు హిందీ నేర్చుకోవలసిన పనిలే దని గ్రహించుకున్నారా డాక్టరుగారు?

మరిన్నీ, డాక్టరుగారు, సర్. రామచంద్రరావుపంతులుగారి అధ్యక్షత కింద గోఖలేభవనంలో జరిగిన హిందీసప్తాహమహోత్సవ సభకు సందేశం పంపుతూ "అన్నిటి కేమి గాని, తుదకు సర్. మోచర్ల రామచంద్రరావుగారు, సర్. పి. ఎస్. శివస్వామిఅయ్యర్, దీ. బ. ఏ. రామస్వామిమొదలియార్ గార్లవంటి పెద్దమనుష్యుల సానుభూతిని బడయుట మాత్రము హిందీప్రచారసభవారు ఘనకార్య మొనరించి రనియే చెప్పవలెను......ఇలాంటి ప్రముఖులు చూపెట్టిన నిదర్శనము తక్కినవా రందరకు ఆదర్శముగా యుండగల దని నమ్ముచున్నాను వచ్చే సంవత్సరము మరల యీ యుత్సవములు జరిగేలోపుగా ఈ పెద్దలు జాతీయభాషాజ్ఞాన మలవరుచుకొని, నాలుగుముక్కలు హిందీలోనే ఉపన్యసించగలుగుతా రని కూడా ఆశించుచున్నా" నన్నారు. డాక్టరుగారు హిందీలో గొప్ప పండితులు. సభలో వున్నవారు "మీహిందీ మా కర్థం కావడం లేదండోయ్" అని గోలపెట్టేటంత ప్రౌఢంగా మాట్లాడగలరు వారు హిందీలో. అలాంటివారికి హిందీ యేమీ రాని రామచంద్రరావుపంతులుగారు వగైరాలు చులకనగా కనపడ్డంలో ఆశ్చర్యం యేం వుందీ? అయితే, తెనుగులో పత్రిక లక్కరలేదని ఢంకామీద దెబ్బకొట్టి చెప్పగలిగిన—హిందూస్థానీలలా వుండా అని లాల్చీమీద వేస్టుకోటు వేసుకుని సంచరించే—హిందీలో గొప్పవక్త అయిన తమకే వుత్తరదేశంలోనూ, దక్షిణదేశంలోనూ కూడా హిందీలో మాట్లాడడాని కవకాశాలు లేకుండా వున్నాయే! ఇక శివస్వామి అయ్యరుగారూ, రామచంద్రరావుపంతులుగారూ ఎక్కడ మాట్లాడడానికీ హిందీ నేర్చుకోవడం? ఈ సంగతి ఆలోచించే డాక్టరుగారు ఈ చెణుకులు విసిరేరా ఆ పెద్దలమీదా?

ఇంతే కాకుండా: డాక్టరుగారు, శివస్వామిఅయ్యర్, రామచంద్రరావుపంతులు, రామస్వామిమొదలియారుగార్లకు హిందీ రాకపోవడం వొక గొప్ప లోటుగా యెత్తిపొడుస్తున్నారుగదా; అయితే: రామచంద్రరావుపంతులుగారు తెనుగులో మాట్లాడలేరే. వారికి తెనుగుమీద లేశ మయినా అభిమానం లేదే! రామచంద్రరావుపంతులుగారి కిది లోటు కాదనే కాదూ డాక్టరుగారి వుద్దేశం?

* * * * *

ఇంకొక్క విషయం. ఈనెల ౫ వ తేదీని, మద్రాసుగోఖలేహాలులో, హిందీసప్తాహసందర్భంలో, దక్షిణభారతహిందీ ప్రచారసభవారు "మాతృభాషాదినోత్సవం" అనే పేరితో వొక ప్రహసనం ప్రదర్శించారు. దాని కధ్యక్షత వహించిన స్వదేశమిత్రన్ సం

పాదకులు శ్రీనివాసన్ గారు, 'శుభం పల్కరా మంకెన్నా' అంటే రేమో అన్నట్టు "హిందీభాష బాగుగా దేశమునం దభివృద్ధి చెందినపిమ్మటనే దేశభాషలకు ప్రాముఖ్యము హెచ్చు"నని చెప్పారు. కెప్టెన్. నింబకరుగారూ, ఆనందవికటన్ సంపాదకులూ కూడా యిందు కనుగుణంగానే చెప్పారు. గద్దె రంగయ్యనాయుడుగారు, ఆంధ్రులకు తెనుగు ముందు, తరవాతనే హిందీ అని చాలాదృఢంగా చెప్పారు. కాని భారతీసంపాదకులు గన్నవరపు సుబ్బరామయ్యపంతులుగారు మాత్రం హిందీప్రచారకుల కార్యక్రమం దక్షిణదేశభాషలకు—ముఖ్యంగా తెనుగుభాషకు ఎంత అపకారం—వినాశం కలిగిస్తోందో వివరంగా—నిర్మొగమాటంగా—విశదపరిచి దక్షిణభారతహిందీప్రచారకసభవారికి దక్షిణదేశభాషలమీద గల సవతితల్లిప్రేమను ఆమూలాగ్రంగా వెల్లడిచేశారు.

అయితే: అందరికంటె, మేము, డాక్టరు పట్టాభి సీతారామయ్యపంతులుగారికి హెచ్చుగా కృతజ్ఞత ప్రకటిస్తున్నాం. ఏమంటే? హద్దుమీరిన డాక్టరుగారి హిందీవ్యామోహంవల్లనే తెనుగువారికి ఎప్పటికేనా హిందీమీద ఎక్కువ ప్రాముఖ్యం కలిగే అవకాశాలు చాలా వున్నాయి.

సంపాదకుడు

సిద్ధనాగార్జునుడు

నాగార్జునుడు మిక్కిలి ప్రసిద్ధికెక్కిన రసతంత్రజ్ఞుడు. ఆదిని బ్రాహ్మణుడుగా జన్మించి పిమ్మట బౌద్ధమతము నవలంబించెను. ఈతడు బోధిసత్వతత్వజ్ఞానమును ఉపదేశించు నట్టి మతబోధకులలో నగ్రేసరుడుగా పరిగణింపబడెను. అట్టి తత్వమును బోధించు పాఠశాలలను టిబెట్టుదేశములో ననేకములను స్థాపించెను. ప్రస్తుతము బీరార్ అని పిలువబడు విదర్భదేశము ఈతని జన్మస్థాన మని హాయాన్ త్సాంగ్ అను నతడు వ్రాసియున్నాడు. మదరాసు రాజధానిలో నుత్తరభాగమం దున్న కళింగదేశమును పరిపాలించిన ఆంధ్రవంశపు రాజులలో చేరిన శాతవాహనుని రాజ్యమునందు అమరావతీస్తూపమును నాగార్జునుడు నిర్మించెను. ఈతడు కృష్ణానదీతీరమం దున్న శ్రీపర్వతపు కొండగుహలో చిరకాలము తప మాచరించెను. ఈతడు శరహుని వద్ద విద్య నభ్యసించి భోజదేవు డను మహారాజును బౌద్ధమతావలంబునిగా నొనర్చెను. కవిత్వ మందును వేదాంత మందును వైద్యశాస్త్ర మందును అధికమైన ప్రవీణతను గాంచెను. ఆర్యదేవు డనువాడు ఈతని ప్రియశిష్యుడు.

కుమారజీవుడు చైనాభాషలోనికి పరివర్తన మొనరించిన ఇతని వ్యాయచరిత్రమును బట్టి ఇతడు క్రీస్తుశకము ౪౦౧ సంవత్సరము నాటివాడని తెలియుచున్నది. ఈతడు బుద్ధుని నిర్యాణానంతరము ౪౦౦ సంవత్సరములు తన సిద్ధమాహాత్మ్యముచే జీవించి యున్నట్లు ప్రతీతి కలదు. టిబెట్ దేశపు బౌద్ధమతగ్రంథములను బట్టి చూడగా నాగార్జునుడు దక్షిణదేశమున సంచార మొనరించి ఒరిస్సాదేశపు రాజైన ముంజా డను వానిని బౌద్ధమతమునకు మార్చినట్టు తెలియుచున్నది.

నాగార్జునుడు రసవాదమునందు ప్రౌఢు డని భారతదేశమం దెల్లరును ఎరిగి యున్నారు. రసరత్నసముచ్చయగ్రంథకర్త యగు రసవాగ్భటుడు ప్రారంభమున నాగార్జునుని స్తుతించి యున్నాడు. అట్లే చక్రదత్తలోను రసేంద్రచింతామణిలోను స్తుతిపాఠము లున్నవి. డల్హణాచార్యుడు కూడా నిబంధసంగ్రహమునందు నాగార్జునుని ఇట్లు స్తుతియించెను. ..M|

శ్లో. యత్ర యత్ర పరోక్షే నియోగ స్తత్ర తత్ర ప్రతిసంస్కర్తృ
సూత్రం జ్ఞాతవ్య మితి: ప్రతిసంస్కర్తాపీహ నాగార్జున ఏవ
(నిబంధసంగ్రహము)

సిద్ధనాగార్జునుడు ౧. లోహశాస్త్రము ౨. రసరత్నాకరము. ౩. కక్షపుటతంత్రము, అను గ్రంథములను రచియించెను.

ఇచ్చట నిత్యనాధుడు రచియించిన రసరత్నాకరము గాక నాగార్జునుడు రసరత్నాకర మను పేరుతో నొక రసవాదశాస్త్రము రచియించినట్లు తెల్పబడినది. కక్షపుట మను గ్రంథము స్వదేశీ ముతక కాకితములమీద వ్రాయబడిన అముద్రితగ్రంథము. దీనియందు ౭౩ పత్రములు కలవు. నాగరాక్షరములలో నున్నవి. ౧౨౦౦ శ్లోకములు కలవు. ఇందు ఖేచరత్వము అదృశ్యకరణము మున్నగు రసవిద్యలు వర్ణింపబడియున్నవి. ఈ గ్రంథమునందు ఆద్యాపాంతము ఇట్లున్నది.

శ్లో. శ్రీసిద్ధనాగార్జున విరచిత సిద్ధచాముండాపర పర్యాయః కక్షపు
టాభిధో మంత్రసాధనవశీకరణాదివిషయక స్తాంత్రిక నిబంధ
విశేషః॥

పై గ్రంథములే గాక నాగార్జునుడు ఆరోగ్యమంజరి, యోగసారము, రసేంద్రమంగళము. రతిశాస్త్రము రసకచ్ఛపుటము, 'సిద్ధనాగార్జునీయము. అను గ్రంథములను రచియించెను.

— చిట్టి నారాయణమూర్తి

కాశీ కృష్ణాచార్యులవారి సన్నిధికి—

అవధాని శిరోమణీ! అనేక నమస్కారములు.

యువశ్రావణ భాద్రపదముల యాంధ్రసాహిత్య పరిషత్పత్రికలో "నాంధ్రసాహిత్య పరిష దుభయ వార్షికోత్సవములం" దధ్యక్షత వహించి తామొసంగిన ప్రారంభోపన్యాసంబు జదువఁగా నాకుఁ గొన్ని సందేహంబులు వొడమినయవి. అవ్వాని నియ్యెడ భాగంబునం గనబఱిచికొందు. శిష్యవాత్సల్యం బుంచి తాము నాయనుమానంబులం దీర్పరుగాక.

౧. "అమలాపుర ప్రాంతదేశము నాకపరిచిత మగుటం జేసి నేనెట్టివాఁడనో కొంతవఱకుఁ జెప్పికొనక తప్పినది కా" దని చెప్పుచుం దామొక సీసపద్యంబు నుదహరించితిరి. అందుఁ దమ యాకారంబు, పేరు, తమ పాండితీ విశేషంబు, దమ యైశ్వర్యకారణంబును స్పష్టంబుగ నున్నయవి. అయిన నమలాపురప్రాంతదేశము తమకు నపరిచితము కావచ్చుం గాని. తమ రమలాపుర ప్రాంతదేశంబున కపరిచితులు కారేమో? తమ పద్యం బయ్యెడ నెంత మాత్రంబైన నతుకుకొనినదియా? ఇదియుంగాక: "నేనెట్టివాఁడనో కొంతవఱకుఁ జెప్పికొనక తప్పినది కా" దనవలెనా, "చెప్పుకొనక తప్పుట లే" దనవలయునా?

౨. వినయంబు నూపుకొనుటయుం దా మయ్యుభయ వార్షికోత్సవముల యధ్యక్షతకు నన‌ర్హుల మని ప్రతిపాదించుచు నొకండు శ్లోకంబు నుదహరించి యందు "కవితా కన్యా నలబ్ధా మయా" యని తెలిపియున్నారు; కాని యాశ్లోకంబున కూర్ధ్వంబున నే గల సీసపద్యంబున (తమకుంగల) "భాగ్యమా, దివిజాంధ్రవాగ్యోగ్యమ్ము మమలతర సుధాఝరభర సహోదరకవిత్వ" మని చూపియున్నారు. అయిన నియ్యుభయంబునం దెయ్యది నిక్కంబు?

3. "దీనిచేత నాయల్పశక్తి సభ్యులకు స్ఫురింపకపోదు. తమవంటి బహుసర్వతోముఖుల దర్శనలాభేచ్ఛయె నన్నీ కార్యమునకుఁ బురికొల్పిన దని విన్నవించుకొనుచుంటిని"— "విన్నవించుకొనుచు నుంటిని" ఇత్యాది యనద్యతనభూతంబు కాదే? "విన్నవించుకొనుచున్నవాఁడ" ననవలయుం గాదా?

౪. నేఁటికి ముప్పది నాల్గు సంవత్సరముల క్రిందట నీయాంధ్ర సాహిత్య పరిషత్తు చెన్నపట్టణమున నావిర్భవించి యిప్పటి దనుకం, జక్కని యభివృద్ధిం గాంచి యెన్నియో భాషావిషయకము లగు చర్చలను గ్రంథరూపమునఁ బ్రకటించి యాంధ్రవాఙ్మయమునకు వన్నెఁదెచ్చి యాంధ్రులే గాక తదితరులయొక్కయు మన్ననకుఁ బాత్రమైన దనుటకు సంశయము లేదు. ఈపత్రిక యావిర్భవించు నాఁటికి గ్రామ్యభాషలోనే గ్రంథములు వ్రాయవలయు నను వాద మొండు మన యాంధ్రదేశమున మొలకెత్తినది. దానిం బ్రతిఘటించుటకే యీపత్రిక బయల్వెడలె ననుటకు సందియము లేదు"— అట్టి బయల్వెడలినది యాంధ్రసాహిత్యపరిషత్తా, యాంధ్రసాహిత్య పరిషత్పత్రికయా? మఱియుం, బయిం జూపంబడిన తమ వాక్యంబులలో "వన్నెఁదెచ్చి యాంధ్రులే గాక తదితరులయొక్కయు" నన్న స్థలంబున సమన్వయంబు సక్కఁగం గుదురవడినయదియా?

౫. "కాని గ్రాంథికభాష యీపరిషత్తువారిచేఁ జక్కని పెంపు నొందింపఁబడుచున్నను బ్రస్తుతకాలమున నాంధ్రలోకమున నెందఱో జీవద్గ్రంథములందు వ్యవహరింపఁబడుచున్నదో పరిశీలించినయెడల నట్టి గ్రాంథికభాషా ప్రయోగముల యొక్క సంఖ్య పెంపు నొందుచున్నట్లు నాకు గోచరించుట లేదు"— ఈవాక్యంబు దమ పాండిత్యంబునకుం దగియెడు నంత సక్కఁగనుం బ్రౌఢంబుగను నున్నయదియా?

గరపత్తనంబు
తెరండపుం పేట

ఇటుల నొక్కరుండు
జిజ్ఞాసువు

గ్రంథస్వీకారము

ఆంధ్రదేశము *

ఇది యొక నవల. కర్త, కర్లపాలెము, కృష్ణారావుగారు. ఆంధ్రవిశ్వకళాపరిషత్తువారి పోటీపరీక్షకు నిలిచి యోడిపోయిన వాటిలో నిది యొకటి. గ్రంథకర్తగారే స్వయముగ అచ్చువేయించి ప్రకటించినారు.

పరీక్షకులు దీనికి విజయపట్టము నివ్వకుండుటలో మంచిపనియే చేసినారు. పరిషత్తువా రాంధ్రసాంఘిక జీవన ప్రతిబింబము కావలె ననగా, గ్రంథకర్తగారు రాజకీయమును తీసికొని నాన్ కోఆపరేషను నిందు వర్ణించినారు. ఇది గాక: భాషలో సారళ్యము లేదు. కథలో పరిణతి లేదు. కథనమున చాతుర్యము చాలదు. రాజభక్తిని నిరసించుట తప్ప ప్రతినాయకుని ద్వారా నాయకునిలో కలిగించిన విశిష్ట యేమియు లేదు. కథ సాంఘికము కాకపోవుటవలన కథానాయకుని చెల్లెలి పునర్వివాహమును, మిత్రుడు చేసికొనిన వితంతు వివాహమును ఇందు అతుకలేదు. ప్రత్యేకముగ ఆ భాగములలో నైన నవలలక్షణము లెంతమాత్రమును గనంబడుట లేదు. గుఱపిడును కలెక్టరుభార్య నాన్ కోఆపరేట రైన కథానాయకుని మహానుభావుడుగా భావించుటయు, భర్తచేత గౌరవము చేయించుటయు గ్రంథకర్తగారు ఇంకను చదువుకొనవలె ననియు, ప్రపంచపరిశీలనమునకు విఘ్నేశ్వరపూజయే చేసికొనవలె ననియు చాల స్ఫుటముగా చాటుచున్నవి. మద్రాసున ప్రవేశించి నాయకుడు దివ్యాంజన మను నౌషధమును వ్యాపారసరళిలో పెట్టి, కుబేరుడై ఆంధ్రమున నొక దినపత్రికను, మాసపత్రికను ప్రారంభించి దేశము నుద్ధరించుట—ఇది ఈకృతికి భర్త అయిన విశ్వదాత, దేశోద్ధారక, కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు గారి జీవితమును స్ఫురింపజేయుచున్నవి. విశేష మేమన? నాగేశ్వరరావుపంతులుగారు అమృతాంజనమును సొంతముగ కనిపెట్టినారు. ఈనవలలోని నాయకుడు భార్య కనిపెట్టిన దివ్యాంజనమును బజారున పెట్టినాడు. ఇంతే.

౩౦౦ పేజీలకు తక్కువగానున్న ఈనవలకు ౧-౨-౦ వెల పెట్టుట కూడ అత్యాసార్వముగనే యున్నది.

అంతిమామీద ఇది రైల్వేలిటరేచరులో మాత్రమే. చేరదగినది.

కృ. అ.

* ఇది రెండుభాగాలు. ఒక్కొక్క భాగం వెల ౦-౧౨-౦ కావలసినవారు మానేజరు సాహిత్యలత. చీరాల. గుంటూరుజిల్లా అని వ్రాసుకోవాలి.

వసంతకుసుమాకరము

మధుమేహము, అతిమూత్రము, రాచకురుపులు, శుక్రక్షయము, శుక్రనష్టము, బలహీనత, చిరకాలపు తెల్లకుసుమ, సుఖవ్యాధులు శీర్ణించుటచే కలుగు సకలమూత్రవాళవ్యాధులకు ప్రసిద్ధకెక్కిన రాజౌషధము. తులము రు 20—0—0.

సిద్ధమకరధ్వజము

ఇందు బంగారు కలదు. పూచీ యిచ్చెదము.

జగత్ప్రసిద్ధమగు బలవర్ధకౌషధము. రక్తక్షీణము, వీర్యదోషము, నపుంసకత్వము, క్షయ, శ్వాసకాసలు, నరముల బలహీనత, కుసుమ రోగములు, మొదలగువానికి దివ్యౌషధము.

తులము 24—0—0. 60 మాత్రలు రు 10—0—0

ఏకోత్తరవృద్ధి మహాలక్ష్మీ విలాసరసము

చ్యవనప్రాశము

క్షయరోగులకు అమృతోపమానములగు దివ్యౌషధములు

చిరకాలము క్షయవ్యాధిచే పీడింపబడుచు శల్యావశిష్టులుగ నుండువారలకు నూతనయౌవనమును ఆరోగ్యమును కలిగించును. క్షయ శ్వాసకాసలు ఉబ్బసము కఫముతో కలసి రక్తముపడుట, రక్తహీనత, శరీరకృశత్వము, హృదయదౌర్బల్యము దీర్ఘకాలము నుండి బాధించు పెంచిదగ్గులు మొదలగునవి జయించును. బలము, కాంతి శుక్రము వృద్ధిచేయును.

రెండుఔషధములు కలిపిసేవించవలెను.

నెలకు రు 13—12—0.

స్వర్ణక్రవ్యాదరసము

చిరకాలాజీర్ణములకు మంచిది. కడుపుబ్బరము, శూల, గుల్మము, యకృత్ ప్లీహ వృద్ధులు మొదలగునవి జయించును. బలవర్ధకము తులం రు 4—0—0.

చిరునామా:—వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము

హెడ్డాఫీసు:—చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా

బ్రాంచీలు:—1. కాకినాడ, 2. రాజమండ్రి, 3. పెద్దాపురం, 4. అనకాపల్లి, 5. విశాఖపట్టణం, 6. ఏలూరు, 7. అమలాపురం, 8. తుని, 9. రామచంద్రపురం.

☞ ఏలూరు బ్రాంచిలో చికిత్సకులు

వైద్యవిద్వాన్ కూచిభొట్ల వెంకటేశ్వర్లుగారు.

పుట్టుమచ్చలు

పుట్టుమచ్చల గుణతత్వాలు సహేతుకాలుగా చర్చింపబడ్డా యీ పుస్తకంలో. ఈ పుస్తకం చదివి ఇందలి వివిధాంశములను అందరునూ గ్రహించుట మంచిది. ఇందులో విశేషాంశము లెన్నియో గలవు.

వెల రు. 1—0—0 మాత్రమే

కొలదిప్రతులే ఉన్నవి. త్వరగా ఆర్డర్లు పంపండి.

చేయి

ఇదియొక అద్భుత సాముద్రిక గ్రంథము. సాముద్రికమున నమ్మకమున్నవారును లేనివారునుకూడ దీనిని చదివి గ్రహించవలసిన అనేకములయిన అంశము లిందు పొందుపరుపబడినవి. చదివి లాభమందవలసిన గ్రంథము.

గ్రంథకర్త పూడిపెద్ది వెంకటరావు

వెల రు. 1—0—0 మాత్రమే

హస్తనిర్మాణం

ఇదియొక ఉత్తమమయిన సాముద్రిక గ్రంథము. దీనిలో హస్తనిర్మాణమునగల విశేషములు, వ్రేళ్లు, వ్రేలి కణుపులు, వ్రేలి మడుపులు, గోళ్లు, హస్తమండలములు, వాని అధిష్ఠానగ్రహములును, వానివాని తత్వములును, గుణములు, ఫలితములు మున్నగునవెన్నియో ఇందు విపులముగ చెప్పబడినవి. చదివి చూడండి.

వెల రు. 1—0—0 మాత్రమే

ఈ మూడు పుస్తకములును ఒకేసారి తెప్పించుకొనువారికి తపాలాఛార్జి లేదు.

For Copies Apply to:—

Pudipeddi Venkata Rao,
Palmist & Occultist
VIZINAGARAM CITY.
B. N. RY.

ఈ గ్రంథములు రాజమండ్రిలో కలాభివర్ధనీపరిషత్తులోను దొరకును.

సరస్వతీగ్రంథమండలి

కంభంవారి సత్రమువీధి ✻✻✻ రాజమహేంద్రవరము

నవలలు—నవరసభరితములగు నవలలు—ముచ్చటగూర్చు బొమ్మలతో—ముద్దులొలుకు క్యాలికో బయిండుతో—రెండుమాసముల కొక్క చక్కని నవల. నడుమ నడుమ చిన్నచిన్న అనుబంధగ్రంథములు వెలువడుచుండును. చందాదారులకు ప్రవేశరుసుము రు 0–4–0 చందాదారులు ఒకేసారి రు 7–8–0 ను ముందుగా పంపినచో వరుసగా ఆరుపుస్తకములు అన్ రిజిస్టర్డు పార్శిలుగా పంపుదుము.

ఇంతవరకు వెలువడిన గ్రంథములు

11	ప్రేమసుందరి	1	8	0
12	చోరశిఖామణి	1	8	0
13	లక్ష్మీప్రసాదము	1	8	0
14	హత్యారహస్యము	1	8	0
15	ఫాస్టు (1 భాగము)	1	8	0
16	ఫాస్టు (2 వ భాగము)	1	8	0
17	కుముద్వతి	1	8	0
18	చిన్నకోడలు	1	8	0
19	రహస్యభేదనము	1	8	0
20	సింహగడము	1	8	0
21	మణిహారము	1	8	0
22	మొగలాయీదర్బారు (1 వ భాగము)	1	8	0
23	ఘటనాచక్రము	1	8	0
24	రాజసుందరి	1	8	0
25	కుంకుమభరణి	1	8	0
26	జాగిలము	1	8	0
27	మొగలాయీదర్బారు (2 వ భాగము)	1	8	0
28	సరస్వతి	1	8	0
29	ఆనందాబాయి	1	8	0
30	హత్యాన్వేషణము	1	8	0
31	మొగలాయీదర్బారు (3 వ భాగము)	1	8	0
32	గంగ	1	8	0
33	మొగలాయీదర్బారు (4 వ భాగము)	1	8	0
34	కోహినూరు	1	8	0
35	ఆటీన్‌మణేలా	1	8	0
36	అపరిచిత	1	8	0
37	అంతఃపురము 1 భా॥	1	8	0
38	అంతఃపురము 2 భా॥	1	8	0
39	అగ్రహారము	1	8	0
40	ఛిన్నహస్తము 1 భా॥	1	8	0
41	ఛిన్నహస్తము 2 భా॥	1	8	0
42	కంకణరహస్యము	1	8	0
43	సంజీవి 1 భా॥	1	8	0
44	సంజీవి 2 భా॥	1	8	0
45	వజ్రరాణి	1	8	0
46	హత్యాభ్రమ	1	8	0
47	కాశీఖండము	1	8	0
48	సేవాశ్రమము 1 భా॥	1	8	0
49	సేవాశ్రమము 2 భా॥	1	8	0
50	దాసీకన్య	1	8	0

అనుబంధములు

1	మృత్యురంగిణి	0	12	0
2	అభాగిని	0	12	0
3	ఛద్మవేషి	0	12	0
4	విదురుని యుపదేశములు	1	0	0
5	కాంచనమాల	1	0	0
6	సీమంతిని	1	0	0
7	సుశీల	1	0	0
8	శశిరేఖ	1	0	0
9	యమునాబాయి	1	0	0
10	శ్యామల	1	0	0
11	కాంతంకథలు (చిన్నకథలు)	1	0	0
12	కాలసర్పి	1	0	0
13	భారతకథాసారం	1	0	0
14	కథాకల్పవల్లి (చిన్నకథలు)	1	0	0
15	అరక్షణీయ	1	0	0
16	మాధవి	1	0	0
17	లలిత	1	0	0
18	పెండ్లిదండ	1	0	0
19	కథావళి	1	0	0
20	నాలుగుకథలు	1	0	0
21	నీతిప్రబోధిక	1	0	0
22	ఆదర్శము 1 భా॥	0	12	0
23	ఉదంకుడు	0	12	0
24	భేతాళకథలు	0	12	0

నాటకములు

1	మార్కండేయ	0	12	0
2	అహల్యాశాపవిమోచనము	0	12	0
3	మేవారుపతనము	1	0	0
4	వరమాల	1	0	0
5	షాజహాను	1	0	0
6	నూర్జహాను	1	0	0
7	దుర్గాదాసు	1	0	0
8	చంద్రగుప్త	1	0	0
9	దంపతులు	1	0	0
10	విజయవిజయం	1	0	0
11	భక్తకుచేల	1	0	0

సరస్వతీ పాకెట్ డిక్షనరీ యొక్క ఒక నమూనా పుట :—

GARMENT 312 GATE

Garment—*n.* మనుష్యులలో నివిడేదివస్త్రము, బట్ట

Garner—*n.* ధాన్యము నిలువ పోయు కొట్టు; *v. t.* నిలువ పోయు, కూడబెట్టు

Garnet—*n.* కెంపువంటిగాజు రాయి

Garnish—*v.t.* అలంకరించు; *n.* అలంకారము; *also n.* Garnishment

Garret—*n.* మిద్దెగది

Garreteer—*n.* మిద్దెగదిలో వసించువాడు

Garrison—*n.* కోటలో నుండు రక్షణసేన; *v. t.* రక్షణ సేననుంచు

Garrote (-tte)—*n.* పీకపిసికి చంపుపద్ధతి; ఇట్టి పద్ధతితో కూడిన స్పెయినుదేశపు మరణశిక్ష; *v. t.* పీక పిసికి చంపు గొంతుక పిసికి దోచుకొను

Garrulous—*adj.* అధిక ప్రసంగియైన

Garter—*n.* మేజోడు దిగజారకుండ నుంచెడు నాడా; *v. t.* ఇట్టి నాడాతో కట్టు

Gas—*n.* వాయువు; వట్టికబుర్లు డాబుమాటలు, గప్పాలు; *v. t.* వాయువునుసమకూర్చు; విషవాయువుతు వదలిచంపు;

v. i. వట్టికబుర్లు లేక డాబులు చెప్పు

Gaselier—*n.* పలుదీపపు కొమ్మలుకలిగి వ్రేలాడునట్టి దీపము

Gaseous—*adj.* వాయురూపమున నున్న

Gash—*v. t.* లోతుగ కోయు; *n.* లోతుగ తెగిన పొడవైన గాయము

Gas-light—*n.* వాయు సహాయమున వెలిగెడు కాంతిగల దీపము

Gasp—*v. i. & v. t.* ఊపిరి తీయుటకు నోరు తెరుచు; *n.* ఎగఊర్పు

Gasping—*adj.* ఎగరొప్పుచున్న; *n.* ఎగఊపిరి

Gassy—*adj.* వాయుపూర్ణమైన; వాయువువంటి

Gastric—*adj.* కడుపు సం. మైన; Gastric juice జీర్ణద్రవము; జఠరద్రవము

Gastrology—*n.* పాకశాస్త్రము, hence Gastrologist & Gastrologer *n.*

Gastronomy—*n.* రుచులనెరింగించుశాస్త్రము; తిండిపోతుతనము

Gate—*n.* బహిర్ద్వారము;

సరస్వతీ ఇంగ్లీషు-తెనుగు పాకెట్టు డిక్షనరీ

Saraswathi *English-Telugu* POCKET DICTIONARY.

సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

క్రౌన్ సైజు 665 పేజీలు

మొత్తం 17000

ఇంగ్లీషు పదములకు సులభముగ

తెలుగు అర్థములు—ఉచ్చారణ

ఎంతో మిక్కిలి యుపయోగము.

చక్కని బైండు.

వెల ప్రతి 1 కి 1-8-0

వస్తుగుణ ప్రకాశిక

అచ్చులోనున్నది!

సరస్వతీ పవర్ ప్రెస్ వారి ప్రచురణము, రాజమండ్రి.

మంచి గ్లేజుకాగితము! సొగసైన క్యాలికోబైండు!! పుస్తకములో వస్తుగుణప్రబోధముగల పేజీలు 1000 పైగా నుండును. వెల ప్రతి 1 కి 5-0-0

ఇది సమస్తద్రవ్యగుణములను అసందిగ్ధముగ తెలియజేయు అపూర్వగ్రంథరాజము. ఆంధ్రవైద్యలోకమునకు, వైద్యేతరులకును మిక్కిలి యుపయోగకర మగునటుల బ్రహ్మశ్రీ ఆయుర్వేదభూషణ భిషగ్వర పండిత పీటూరి వాసుదేవ శాస్త్రి, ఏ. యం. ఏ. సి. గారిచే వ్రాయబడినది. ఇందు సందిగ్ధద్రవ్యములన్నియు నిర్ధారణచేయబడి ప్రచురింపబడినవి. నూతనపరిశోధితద్రవ్యములు చేర్చబడినవి. వస్తువునందలి రసవీర్యవిపాకప్రభావములను గుణములను విడదీసి వస్తుప్రాధాన్యము నిరూపింపబడినది.

చిత్రమూలము :—చిత్రక - అగ్ని — Plumbago zeylanica. ఎఱ్ఱని చిత్రమూలము— Plumbago Rosea.

స్వరూపము ఇది రమారమి 2 గజముల యెత్తువరకును పెరుగును. ఇది తుపజాతిలోనిది. దీని కాండము సాపుగా నుండును. ఆకులు చిన్నతుమలపాకులను బోలి యుండును. వానికంటె కొంచెముగుండ్రముగా నుండును. ఆకులు విడివిడిగా నుండును. దీని కుత్తరేణువంటి వెన్నులు బయలుదేరును. నక్కిరికాయలవలె నవి బట్టలకు పట్టుకొనును. వేరు పొడవుగను చిదుగగొట్టిన పసుపురంగుగను యుండును. దీనిలో ఎరుపు, తెలుపు, పసుపుపచ్చరంగుల భేదముతో మూడు జాతులు కలవు. పూవుల రంగులబట్టియు, కాండముయొక్క స్వల్పమగు రంగును బట్టియు జాతిని నిర్ణయించుకొనవలయును. దీని యితరాంగములకంటె వేరునకే ప్రాశస్త్యముకలదు.

గుణములు దీనివేరు మిక్కిలి కారపురుచి గలది. వేడిచేయు స్వభావము గలది. విపాకమునగూడ కారపురుచిగనే యుండును. వాతకఫములను పోగొట్టును. వాతోదరమును, గ్రహణీరోగమును, మూలశంకలను నిర్మూలించును. పాండురోగమును, క్షయయును హరించును. క్రిములను, దురదలను పోగొట్టును. ఎర్రచిత్రమూలమునకును, నల్లచిత్రమూలమునకున్ను యించుమించుగ నివియే గుణములుకాని కొన్ని విశేషగుణములుకూడ కలవు. ఈ రెండును గూడ రసమును బంధించును. లోహస్వర్ణీకరణమునందుగూడ వాడుదురు. నల్లచిత్రమూలమునకు వెండ్రుకలను నల్లపరుచు గుణముకలదు. పాలలో వేరు వేసిన పాలు నల్లబడునని కూడ చెప్పుదురు. మొత్తమున నీ రెండును అమూల్యద్రవ్యములు.

ప్రయోగములు ఉబ్బులకు :— చిత్రమూలపు ఆకులు తరిగి కూరగా వండిపెట్టిన ఉబ్బులు తగ్గును. (వంగసేన, శోథ. చి.)

గ్రహణికి :—చిత్రమూలము పెద్దములకలయొక్క తారమును వారమురోజులు స్రవింపజేసి పిమ్మట దానిని దీసి దానికి రెండురెట్లు ఆవునేతిలో కలిపి వాని ఘృతపాకముగా కాచి సేవించిన జఠరదీప్తిని గలిగించి గ్రహణీరోగమును నివారించును.

మేదోరోగమునకు :—చిత్రమూలముయొక్క వేరు చూర్ణము తేనెతో సేవించుచు హితభోజనుడైయున్న మేదోరోగములు హరించును. (వంగసేన, మేదోధికారమున)

శోదకాలునకు :—చిత్రమూలపు వేరు ముద్దగాని, దేవదారుగాని లేక రెండును గాని పైన లేపనము జేసిన గుణకారిగా నుండును.

రసాయనార్థం :—నలువు మెరుపురంగులు గల చిత్రమూలములలో దేనిని గాని వేరుతీసి నీడను యెండించి చూర్ణమును జేసి ఆచూర్ణమును నేతితోగాని లేక నెయ్యి తేన కలిపిగాని లేక పాలతోగాని అదియును లేనిచో నీళ్లతోగాని యొక మాసమురోజులు సేవించి హితాన్నాశనుడగుచో రోగములు లేకుండ నిస్సంశయముగా నూరు సంవత్సరములు జీవించును. మంచినూనెతో తీసుకొనిన దుస్తరమైన వాతములను గూడ హరించును. గోమూత్రముతో సేవించిన అసాధ్య కుష్ఠరోగములును, బొల్లియు నివారణమగును. మజ్జిగతో త్రాగిన మూలశంఖలు మొదలగు గుదరోగము లన్నియు హరించును. (వాగ్భటము 86. అ. ఉ. స్థానము)

మూలశంఖలకు :—చిత్రమూలమును, శొంఠియు కలిపి సీధుమద్యముతో పానము జేసిన మూలశంఖలు హరించును. (చరకము)

కఫకాసలకు :—చిత్రమూలపు వేరును, తెల్లబాడిద వేరును బెరడులను మాత్రమే గ్రహించి నీళ్లతో నూరి రసముతీసి పొంగించి దానిలో తేన కలిపి యిచ్చిన దారుణములైన కఫకాసలు శమించును. చిత్రమూలపువేరు వంటికి తాకిన నిప్పువలె పుండగును. చిదుగని వ్రణములను గాని, గ్రంధులనుగాని పుండగుటకై చిత్రమూలమును పైన రాయుదురు. చిత్రమూలము గర్భిణీస్త్రీలకు వాడకూడదు. గర్భస్రావమును గలిగించును. పైన లేపనము చేయుటవలన పక్వముగాని వ్రణములు పక్వమగుటయు, పక్వవ్రణములు చిదుగుటయు గలుగును.

అమృతాంజనము

అన్ని నొప్పులను

బాధలను కుదుర్చునని

తమకు తెలియును

అయిన తెలియవలశిన దేది !



నేడు దేశమంతటను కుక్కగొడుగుల వలె తలలెత్తిన నకలు మందుల చూచి మోసపోకుండుటయే !

బజారులలో కొనుటకు పూర్వము మా ట్రేడు మార్కు గుర్తులన్నిటిని జాగ్రత్తగా పరిశీలించుడు.

ఆధునికాంధ్ర వాఙ్మయము

మావద్ద నవీనకవుల గ్రంథాలన్ని దొరకును. రూపాయకుత్తక్కువ ఖరీదు పుస్తకాలు వి.పి.గా పంపము. పోస్టుఖర్చులు కొనువారే భరించాలి

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

వీరపూజ—చరిత్ర	౦	౧౨
రక్షాబంధనము—డిటెక్టివునవల	౧	౦
శ్మశానవాటిక—డిటెక్టివునవల	౦	౧౨
మిథునానురాగము—చారిత్రికనవల	౧	౦
అనాథబాలిక—సాంసారికనవల	౦	౬
కారకాంత—నాటకము	౦	౧౨
విజయనగరరాజుల కథలు	౦	౨
చిత్తూరురాజులకథలు	౦	౩
ఢిల్లీచక్రవర్తులకథలు	౦	౩
గోల్కొండనవాబులకథలు	౦	౨
శృంఖల—విమర్శగ్రంథము	౦	౧౨

డా. చిలుకూరి నారాయణరావుగారివి

జర్మనీదేశపు విద్యావిధానము	౧	౦
ప్రాచీన విద్యాపీఠములు	౧	౪
అంబ—శిఖండి—నాటకము	౧	౪
సంస్కృతలోకోక్తులు	౧	౦
అశ్వత్థామ-అచ్చి-౨ నాటకాలు	౦	౧౨
అశోకుని ధర్మశాసనములు	౨	౦
ఉమార్ ఖయ్యామ్—రుబాయత్	౦	౮
ఉపనిషత్తులు	౦	౬

చింతా దీక్షితులుగారివి

శబరి-కొత్తనాటకము	౧	౦
ఏకాదశి—౧౧ చిన్నకథలు	౦	౧౨
పరిణామవాదము—తన్నిదర్శనములు	౦	౧౨

గుడిపాటి వేంకటాచలంగారివి

మాకర్మమిట్లా కాలింది	౦	౧౨
బిడ్డలశిక్షణ	౦	౮

నోరి నరసింహశాస్త్రిగారివి

గీతమాలిక	౦	౧౨
సోమనాథ విజయము	౦	౧౨
భాగవతావతరణము	౦	౮

జనమంచి వేంకటరామయ్యగారివి

వకుళమాలికాంజలి—ఖండకావ్యసంపుటి	౧	౪
మాలతీమాధవము—నాటకము	౦	౧౨
రాజశేఖరునివిద్ధసాలభంజిక నాటకము	౦	౪

శ్రీపాద కామేశ్వరరావుగారివి

చంద్రగుప్త	నాటకము	౧	౪
భారతరమణి	డిటో	౧	౦
రాణాప్రతాపసింహ	డిటో	౧	౪
శివాజీశీలము	డిటో	౧	౪
లీలావతీసులోచనలు	డిటో	౧	౦
బిల్వమంగళ	డిటో	౧	౦
శ్రీమాధవాచార్యవిద్యారణ్య		౧	౦
చిత్తవృత్తి	డిటో	౧	౦
ఒకపెగ్గు	డిటో	౧	౦
పునర్వివాహము	డిటో	౧	౦
తగినశాస్తి	డిటో	౧	౦
సంభాజీనిర్యాణము	డిటో	౧	౦
కళాపాహాడ్	డిటో	౧	౦
సాహిత్యమీమాంసవిమర్శగ్రంథము		౧	౮
నాటకవిమర్శ	డిటో	౨	౦
కొత్తల్లుడు	ప్రహసనము	౦	౪
పిసినిగొట్టు	డిటో	౦	౪
జగన్నాథమాహాత్మ్యము—ప్రబంధము		౦	౧౨

బరంపురం కళాప్రచారక సమితివారివి

రాయభారము—మొదటిసంపుటము	౧	౦

జయంతీపురం జమీందారుగారివి

భారతదేశపురైళ్లు	౦	౧

మల్లంపల్లి సోమశేఖరశర్మగారివి

అమరావతీస్తూపము	౦	౧౨

విశ్వనాథ సత్యనారాయణగారివి

వేనరాజు	౧	౦
అనార్కలీ	౧	౦
కిన్నెరసానిపాటలు	౧	౦
ఆంధ్రప్రశస్తి	౧	౦
ఏకవీర	౧	౦

మంథపాక పార్వతీశ్వరశాస్త్రిగారివి

పాలవెల్లి	౦	౮
తేనెపట్టు	౦	౮
ఉదంకుడు	౦	౧౨
విరిసెజ్జ	౦	౮

పూలతోట గ్రంథమాలవారివి

వేయిస్తంభాలగుడి శాసనము	౨	౦
మల్లికార్జునరావు, సాంఘికనవల	౦	౧౦

దిగవల్లి వేంకటశివరావుగారివి

ఇంగ్లీషు తెనుగు పారిభాషికఘంటువు	౨	౮
అధినివేశస్వరాజ్యం (సాదాప్రతి)	౦	౮
సహకారనిరాకరణోద్యమము	౧	౦
భారతదేశస్థితిగతులు	౦	౨

బసవరాజు అప్పారావుగారివి

గీతములు	౦	౮

విజ్ఞానచంద్రికామండలివారివి

లక్ష్మణరాయవ్యాసావళి ౧ భాగము	౨	౦
కృషిశాస్త్రము	౨	౪
పాతాళభైరవి	౧	౪
రాయచూరుయుద్ధం	౧	౪
కందుకూరి వీరేశలింగంపంతులుగారి స్వీయచరిత్ర ౨ వ భాగము	౧	౧౦
అమెరికాసంయుక్తరాష్ట్రములు	౧	౮
అల్లాహో అక్బరు	౧	౧౪
దక్షిణాఫ్రికా	౨	౦
హిందూమహాయుగము	౧	౪
హైందవచక్రవర్తుల జీవితములు	౦	౪
తురుష్క—ప్రజాస్వామికము	౧	౦

మారేపల్లి రామచంద్రశాస్త్రిగారివి

బిల్హణీయం	౦	౮
పారిజాతాపహరణం	౦	౮
కథారత్నాకరం	౦	౧౦

సీరము సుభద్రయాంబగారివి

సురుచీవిజయము	౦	౮

పురాణం సూరిశాస్త్రిగారివి

నాట్యోత్పలము	౧	౦
నాట్యాలోకము	౧	౦
విమర్శపారిజాతము	౧	౦
ఆంధ్రనాటకసంస్కరణము	౦	౪

వలయువారు : కలాభివర్ధనీ పరిషత్తు. కలబరగి వారి యింట్లో, ఇన్నీసుపేట రాజమండ్రి అని రాసికోవాలి.

రాజమహేంద్రవరం : శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారి సరస్వతీ పవర్ ప్రెస్ నందు ముద్రితము